నాణేలు ముద్రించుట మొదలైంది.
అయితే [అధికంగా విలువైన బంగారు నాణేలను
ప్రజలు దాచుకునే అలవాటు ఎక్కువగా ఉండటంవల్ల
వెండి, బంగారు నాణేలు నిల్వలు ఎక్కువగా
కనిపించేవి. ~~బయట కి~~ ఇలాగే దాచబడిన బంగారు
నాణేలను బయటకు తీసేవారు వచ్చినప్పుడు చేసినప్పుడు
ఎందుకంటే ఈ రెండు లోహాల నాణేల నిల్వలు మారుతూ
ఉండేవి.]

Evolution of a composite culture

మిశ్ర సంస్కృతి యొక్క పరిణామము

కారణాలు :

13,14 శతాబ్దాలలో సుల్తానుల పాలనా కాలంలో విభిన్న మతస్థులైన హిందూ - ముస్లిం ల మధ్య తొలుత ఘర్షణ, తర్వాత స్తబ్దత చివరకు పరస్పర సహన, సహకార వాతావరణం చోటుచేసుకుంది.

పూర్వకాలం భారతీయ ముస్లింలైన ఖిల్జీ పాలకులు భారతీయ ముస్లింలతో పాటు హిందువులకు కూడా రాజోద్యోగాలు ఇవ్వడం చేశారు. ఫలితం గా సంబంధ బాంధవ్యాలకు అవకాశం ఏర్పడింది. హిందూ పాలకులు ముస్లింలను, ముస్లిం పాలకులు హిందువుల్ని తమ సైన్యాల్లో నియమించుకోవడం సాధారణం గా జరిగేది. ఇది హిందూముస్లింల మధ్య సామరస్య వాతావరణానికి తద్వారా మిశ్రసంస్కృతి జనించడానికి దోహదం చేసింది. ఉదా: రెండవ దేవరాయలు, రాణా సంగ ఇబ్రహీం ఆదిల్షా ని జగద్గురు అని.

హిందూ ముస్లిం పాలక వర్గాల మధ్య తరచుగా "మతాంతర వివాహాలు" జరుగుతుండడం కూడా రెండు మతాల మధ్య సామరస్యానికి మిశ్రసంస్కృతి పరిణామానికి దారితీసిందని చెప్పవచ్చు.

మిశ్రమ సంస్కృతి

మధ్యయుగమంతా ముస్లింలు హిందూ మతగ్రంథాలు, స్థానిక ఆచార సంప్రదాయాలు, తాత్విక రచనలు విస్తృతమైన [illegible] ఆదరించారు. చాలా కాల సహవాసం చేత హిందువులు, ముస్లింలు ఒకరి ఆలోచనలు సంప్రదాయాలు మరొకరు అలవర్చుకొనేందుకు సిద్ధపడ్డారు, ఆదరణ చూపారు. ముస్లిం మార్మికుల వృద్ధి చెందడానికి భారతీయ వేదాంతం ఎంతో తోడ్పడింది. పరస్పర సమాన భావం ముస్లిం సాధువుల పట్ల ప్రత్యేకించి ముస్లిం మార్మిక వాదుల పట్ల హిందువులు చూపే భక్తి భావం వల్ల వెల్లడౌతుంది. అలాగే ముస్లింలు కూడా హిందూ సాధువుల్ని పూజించడం మొదలు పెట్టారు. ఈ పరస్పర సమాన ఆలోచన ఫలితంగా ఇరువురూ కలిసి పూజించే "సత్యపీర్లు" ఏర్పడ్డారు.

'సూఫీ' మతం ఇస్లాం నుండి ఉద్భవించినను దాని వైదిక సూత్రములు హిందూమత ప్రభావ కలితములే. అనేక సూఫీలు 'కర్మవాదులు'గా ప్రసిద్ధికెక్కిరి. పరమాత్మసమానము, ధర్మ, పునర్జన్మ యోగవిద్య మొ|| హిందూ-సూఫీ మతాలకు ఒక్కటే. సూఫీ గురువులు సంగీతం భక్తిమార్గంగా + ఆత్మపూజ

అలాగే ఆచార్య శ్రీవాస్తవ చెప్పినట్లు

"భక్తి ఉద్యమము భారతదేశమునకు క్రొత్తకాదు. అందరు ఆధునిక చరిత్రకారులు భావించినట్లు

ఇది ఇస్లాం నుండి ఉద్భవించినది కాదు.
కాని అది హిందూమతమును, సంస్కృతిని
చుట్టుముట్టిన విగ్రహారాధనలను ముస్లిం బోధనల
నుండి ప్రేరణను, ఒరవడిని గ్రహించినదనుట
వాస్తవము."

హిందువుల ఆచారాల్లో కూడా ఈ
మిశ్ర సంస్కృతి పరిణామం స్పష్టంగా కన్పిస్తుంది.
రాజపుత్రుల స్త్రీల 'జౌహార్' ను అనుకరిస్తూ ముస్లిం
సర్దారులు యుద్ధ సమయాల్లో జనానా స్త్రీలు ఆత్మహతి
చేయడాన్ని ప్రారంభించారు. కటూరాలు, బాణాలు,
లగ్నాల్లో నమ్మాల్సి ముస్లింలు పెంచుకున్నారు. ముస్లింల
లోని 'మక్తాబ్' లేదా బిస్మిల్లా వేడుక హిందువుల
ఉపనయనం వంటిది. మృత్యుసమయంలో ఉన్న వారికి
హిందువులు గంగనీరు పోసినట్లు ముస్లింలు మక్కాలోని
జమ్ జమ్ బావి పవిత్రజలాన్ని వారి నోటిలో పోసేవారు.
మృతదేహాలను భూశయనం చేయడం, మృతుల పట్ల
గౌరవానికి చిహ్నంగా జుట్టును తీసివేయడం,
వితంతువులు రంగు బట్టలను వాడడం వంటి ఆచారాల్ని
అవలంబించారు.

ముస్లింలు తమ గురువులకు పాదాభివంద-
-నం చేయసాగారు. ముస్లిం లలో హిందూ సాధువుల్లా
బైరాగులు వెలిసారు. వీరు విభూతి ధరించేవారు.
తలపై జులపాలు ధరించేవారు.

మహమ్మదీయ స్త్రీలలో గల 'బుర్ఖా' సంప్రదాయాన్ని గౌరవ మర్యాదలకు చిహ్నమని తెలిసి హిందూ స్త్రీలు ముఖ్యంగా రాజపుత్ర వనితలు 'పరదా' పద్ధతిని అనుసరించారు.

<u>వాస్తుకళారంగం</u> లో ఈ మిశ్రసంస్కృతి ఫలితంగా ఒక నూతన శైలిగా 'ఇండో-ఇస్లామిక్' శైలి ఆవిర్భవించింది. ముస్లిం పాలకులు తమ వెంట ముస్లిం ఆర్కిటెక్టుల్ని తెచ్చుకున్నా ఇక్కడి భవన నిర్మాణాల్లో హిందూ పనివారి మీదే ఆధారపడటం, హిందూ, జైన ఆలయాల్ని పడగొట్టి అందాల సామాగ్రి తో వారి కట్టడాల్ని నిర్మించడం వంటివి ఇండో-ఇస్లామిక్ శైలి ఆవిర్భావానికి దారి తీసాయని జాన్ మార్షల్ అభిప్రాయం.

ముస్లిం భవన అలంకారాలలో హిందూ ఫలకాలను వారు విరివిగా వాడారు. స్వస్తిక్, కమలం వంటి హిందూ చిహ్నాల్ని కూడా వాడారు. రాతిని చెక్కడంలో భారతీయులకు గల ప్రావీణ్యాన్ని వారు తమ భవన నిర్మాణాలలో చక్కగా వినియోగించుకున్నారు.

ఇస్లామిక్ శైలి ఆర్చి, డోమ్ పద్ధతి ని భారతీయశైలి స్లాబ్, బీమ్ పద్ధతిని కలిపి నిర్మాణాలు తుగ్లక్ దశ వాస్తుశైలి ప్రత్యేకత. ఫిరోజ్ నిర్మించిన "హాజ్ ఖాస్" లో ఆర్చి పద్ధతి ఒక అంతస్తులో

ఉపయోగిస్తే స్లాబ్-బీమ్ పద్ధతిని మరో రీతుల్లో ఉపయోగించారు. 'జాళ్లు' లాంటి సైతం లేదే పద్ధతి కన్పిస్తుంది.

లోదీల కాలంలో మసీదుల ఇతర భవన నిర్మాణ పద్ధతుల్ని, స్థానిక నిర్మాణ పద్ధతుల్ని మరింత సమ్మిశ్రమం చేయడం కన్పిస్తుంది. లోదీలు తమ భవనాల్లో ఆర్చి-డోమ్ పద్ధతిని బీమ్-స్లాబ్ పద్ధతిని కలిపి వాడారు. రాజస్థానీ, గుజరాతీ పద్ధతులలో బాల్కనీలు, కమానులు, గవాలు నిర్మించడం ఈ కాలం లో కన్పిస్తుంది.

ముస్లిం సమాధుల్ని పోలిన ఛత్రీల ను నిర్మించడం రాజపుత్రులు ప్రారంభించారు. ~~అలాగే~~ ఆర్చి-డోమ్ పద్ధతుల్ని భారతీయులు/హిందువులు భవనాల్లో ఉపయోగించడం గమనించవచ్చు. ~~తమ~~ ఉభయులలోను శాస్త్రీయసంగమం మాత్రం సుల్తానుల కాలంలో జరగలేదు. ఉభయ నిర్మాణాల శాస్త్రీయసంగమం అక్బరు కాలం లో జరిగింది.

భారతదేశంలో క్రీ.శ.14 వ శతాబ్దం చివర "ఉర్దూ" ఒక స్వతంత్ర భాషగా ఆవిర్భవించడం మిశ్రసంస్కృతి పరిణామం లో ఘనమైన ఘటన. పర్షియన్, అరబిక్ ఇటు సంస్కృతం, హిందీ వంటి భారతీయ భాషల నుంచి పదాలను, వ్యాకరణాన్ని, సాహిత్యరీతుల్ని తనలో విలీనం చేసుకున్న ఉర్దూ భాష మిశ్ర సంస్కృతి మలచిన నవీన భాష.

సాంస్కృతికరంగం గమనిస్తే తొలుత జరిగిన పారశీక రచనల్లో పర్షియా సంప్రదాయాలే కన్పిస్తాయి. కాని క్రమంగా భారతీయ భాషా సాహిత్య సంప్రదాయాల ప్రభావం పారశీక రచనల్లో స్పష్టంగా కనిపిస్తుంది. భారతీయ సాంస్కృతిక పారశీక కవులు అభ్యాసం చేయడం వల్ల వాటి ప్రభావం పారశీక రచనల్లో కనిపిస్తుంది.

ఈ కాలంలో ప్రఖ్యాత పారశీక కవి అమీర్ ఖుస్రూ తాను భారతీయుణ్ణని చెప్పుకోడానికి గర్విస్తున్నానని తన రచనల్లో స్పష్టం చేశాడు. ఇందువల్ల ఉర్దూ వంటి భాషలు భారత, ఇరానీ సంస్కృతుల సమ్మిళిత సంస్కృతిలో ఏర్పడటానికి రంగం సిద్ధం చేశాయి. అమీర్ ఖుస్రూ అనేక హిందీ కావ్యాలను గేయ రూపంలో రచించాడు. అనేక కావ్యరీతులలో ఆయన ప్రయోగాలు చేసి దానికి "సబక్-ఇ-హింద్" అనే కొత్త పేరు పెట్టాడు. ఖుస్రూ కవిత్వం పారశీకమే అయినా అందులో భావనలు భారతీయతకు ప్రతీకలుగా కన్పిస్తుంది.

మొగల్ సామ్రాజ్య పతనము:

మొగల్ సామ్రాజ్య విచ్ఛిన్నానికి ఔరంగజేబు బీజాలు నాటాడు. 1658 లో అతడు సింహాసనం అధిష్ఠించినప్పుడు అత్యంత శక్తివంతమైన చక్రవర్తి. 1686-87 లో ~~మొగల్ సామ్రాజ్య~~ బీజాపూర్, గోల్కొండలను ~~తదితర~~ సామ్రాజ్యంలో కలిపి వేయటంతో మొగల్ సామ్రాజ్య విస్తీర్ణము అత్యంత గరిష్ఠ స్థాయికి చేరింది. సామ్రాజ్య విశాలత్వం, నిరంకుశుడైన చక్రవర్తి నప్పటం అధికారము మొత్తం కేంద్రీకరింపబడుట కూడ లోపై సామ్రాజ్య విచ్ఛిన్నతకు దారితీసాయి. వీటికి తోడు ఔరంగజేబు అనుసరించిన మత విధానం సామ్రాజ్య విచ్ఛిన్నతను వేగవంతం చేసింది. పరిపాలకునికి, రాజనీతిజ్ఞునకు ఉండవలసినంత విశాల హృదయం ఔరంగజేబుకు లేదు. ఔరంగజేబు సనాతన సున్నీ ముస్లిం. భారతదేశమును ముస్లిం రాజ్యముగా మార్చుటే తన ధ్యేయముగా చేసి, ఈ లక్ష్యసిద్ధికై తన అధికారము, రాజ్య వనరులను అన్నిటిని వినియోగించినాడు. హిందువులను వర్జించక ఇస్లాంలోకి మారుట, బలవంతముగా కొంతమంది వారిని బాధ పెంపొందించాడు. హిందూ దేవాలయము-లను, పాఠశాలలను ధ్వంసం గావించినాడు.

హిందువులపై అవమానకరమైన ఆంక్షలను,
1679లో జిజియా పన్నును విధించినాడు. ఢిల్లీలోని పేద హిందువులు
జిజియా పన్ను మాఫీ కోసం ఔరంగజేబును, స్వయంగా
చూడమని నిరాయుధులైన వేడుకొనగా
అతని సైనికులు వారిని అతిక్రూరంగా
ఏనుగుల చేత, గుర్రాల చేత కర్కశంగా
తొక్కించినాడు. 1665లో అంతర్గత పన్ను
సుంకం ముస్లిములకు 2.5 %, హిందువులకు
రెట్టింపు అనగా 5 % విధిస్తూ ఆదేశాలు జారీచేసినాడు.
దీపావళి, హోలీ పండుగలు జరుపరాదని శాసించెను.
ఇస్లాం మతమును స్వీకరింపచేయుటకు అనేక
రాజకీయ ఆర్థిక వరాలు చూపాడు. కొందరిని
బలాత్కారముగా ఇస్లాంలోకి మార్చాడు. ఇస్లాం
మతమును స్వీకరించుటకు నిరాకరించిన సిక్కు
గురువైన తేగ్ బహదూర్‌ను, అతని
అనుచరులను ఔరంగజేబు 1675లో, నిర్దయగా క్రూరంగా
చంపించెను. అతని మత మార్పిడి ప్రపంచానికి
తెలియజేసింది. ఔరంగజేబు స్వయంగా ముస్లిములు
కానివారిపై 'పవిత్ర యుద్ధము' ను ప్రకటించుటలో
తన మతమును మార్చుకొనుటకు ఇష్టపడని

[illegible]

~~Agrarian Structures~~

హిందూప్రజలు సామూహికంగా అవిధేయులు అయినట్టు తప్పింది, గర్వించదగినదికాదు అయినా ⊗ ఆచార్య జదునాథ్ సర్కార్ మాటలన్నట్లు " అసంఖ్యాక హిందూ ప్రజల ప్రజానీకము ఔరంగ్ ప్రేమాభిమానములను తనదిశ ఏ సామ్రాజ్యము మనజాలదు అని ఔరంగజేబు గ్రహించలేకపోయెను. అక్బరు అనుసరించిన ఉదార మతవిధానమునకు స్వస్తి చెప్పి, ఔరంగజేబు సంకుచిత స్వభావుడై మతమూర్ఖుడై తనతలపై అనేక అనర్థములను కొని తెచ్చుకొనెను. వేరొకచోట పండితులు మాటలన్నట్లు "మతము కొరకు లేని సింహాసనమును పణముగాపెట్టి సంక్షుభితుడయ్యెను.

⊗ మధురలో జాట్ రైతులు ~~(1669-70) లో తిరుగుబాట్లు,~~ 1669-70 లలో, చేసిన ~~తిరుగుబాట్లు, 1672-73 లలో~~ సత్నామీలు 1672-73 లలో చేసిన తిరుగుబాట్లు ~~[illegible]~~ సామ్రాజ్యానికి తీవ్రమైన సంకటాలను కలుగ చేసినట్లుంది. మొగల్ చక్రవర్తికి విశ్వసనీయుడైన జోధ్‌పూర్ మహారాజా జస్వంత్ సింగ్ విజ్ఞప్తి చేసిన తీవ్రమైన హెచ్చరికను ఔరంగజేబు పెడచెవిని పెట్టాడు.

రాజపుత్ర విధానాలలో కూడా అక్బరు
ప్రవర్తించిన సామరస్య పద్ధతులను, రాజనీతిజ్ఞతను
ఔరంగజేబు విడనాడి రాజపుత్రులను
రాజకీయరంగము నుండి బహిష్కరించ సంకల్పించెను.
1678లో మార్వార్ రాజైన జస్వంత్ సింగ్
రాథోర్ మరణించాడు. అతనికి వారసులెవరూ
లేని కారణంగా భార్యలు గర్భవతులు. ఔరంగజేబు
మార్వారును ఆక్రమించి ప్రత్యక్షంగా దుర్గా
దాస్ రాథోర్ నాయకత్వంలో 1679లో మార్వార్ రాజపుత్రుల
స్వాతంత్ర్య సంగ్రామం ప్రారంభించాడు. మేవార్ రాజపుత్రులు
కూడా ఈ పోరాటంలో వారికి జత కలిశారు. వీరిని
అణచడానికి (పిన్న) అక్బరును పంపగా అతడు
తండ్రి జాతీయ వ్యతిరేక ~~[illegible]~~, ఆగ్రహించి
సహృదయ విధానాలను విడిచి తిరుగుబాటు
ఒనర చేశాడు. రాజపుత్రులు మొగల్ చక్రవర్తికి
మధ్య ఉపసంహారం పర్యవసానం దేశవ్యాప్త
ప్రాంతంలో ఆఫ్ఘను దేశ [illegible]లో
ప్రభావితం చేసింది. వారిని అణచటంలో విఫలం
~~మొగల్~~ ఔరంగజేబును కష్టపెట్టింది.

ఔరంగజేబు దక్కను విధానము
మొగలు సామ్రాజ్యమును కొరకు నష్టము కలిగించెను.
దక్కను లో మహారాష్ట్రుల విజృంభణము అణచుటకు మీరు
511 దక్షిణాదిన గోల్కొండ బీజాపూర్ సామ్రాజ్యాలు

⊗ 1689లో బీజాపూర్, గోల్కొండ లను మొఘల్ సామ్రాజ్యంలో కలిపాడు

ఉపయోగించుకొనక అవివేకులుగా వారిని వదిలి[illegible]
చేసెను. తన పాలనాకాలములో దాదాపు 25 సంవత్సరముల
దక్కను యుద్ధములందే అనగా మహారాష్ట్రుల సమయములో
గడిపి. ఆ యుద్ధములందే తన ప్రాణములను కూడా
కోల్పోయినాడు. ఇదంతాగాను దక్కను యుద్ధముల వలన
ఖజానా వట్టి పోయినది గాక అపార సైనిక నష్టాలు,
యుద్ధ ప్రాంతములలో జననష్టము జరిగెను.
ఔరంగజేబు 25 సంవత్సరముల పాటు ఉత్తర
హిందూస్థానమున లేక పోవుటచే పరిపాలన ~~[illegible]~~
కుంటుపడెను. రాజపుత్రులు, సిక్కులు, జాట్లు ప్రబలమైరి.
స్మిత్ పండితుడు నుడివినట్లు "దక్కను ~~[illegible]~~
ఔరంగజేబు దేహమునకే గాక, అతని సామ్రాజ్యమునకు
కూడా సమాధిగా పరిణమించెను."

ఔరంగజేబు వ్యక్తిత్వమునందు అనేక
సుగుణములు కలవు. అతడు అసమాన ప్రభావుడు
[illegible]. పాలన నిర్వహణలో అత్యధిక శ్రద్ధ,
[illegible] కార్యకలాపములు అన్నియు
[illegible] అనుసరించి అనేకమందిని శత్రువులుగా
చేసుకొనెను. ~~[illegible]~~ అతని [illegible]
[illegible], కనీసము చిన్న చిన్న పొరపాటులను
[illegible] స్వభావం [illegible] లేదు. అందువలన
[illegible] [illegible], [illegible]
పరిస్థితులందు [illegible] ఉదాసీనులు [illegible].

[illegible]

శ్రీరంగరాయలు ఎవరికి లేని తమిళులను నిరంతరం
విశ్వసింపక వారికి పాలనాధికారాలు. అప్ప
గించాలని ఇచ్చి కొంతమంది అనుకొనెను. అందువల్ల
శ్రీరంగరాయలు మరణానంతరము అతని కుమారుడు
పాలనా బాధ్యతలను నిర్వహించుటకు తన
సర్దారుల చేతులలో కీలుబొమ్మ అయ్యెను. మొగలు
సామ్రాజ్య విస్తృతి లేదు యోగ్యుడు కాని. అందువల్లనే
పోయింది.

శ్రీరంగరాయలు బాధ్యతలు పాలన, అనేక ఇతర
కారణములవలన మొగలు సామ్రాజ్య పతనమునకు
దారితీసెను.

Medieval India (6) పల్లవి

MEDIEVAL INDIA

page No:

28.4.04 చోళుల పరిపాలనా విధానం :

చోళులు గొప్ప యోధులనని వారి పైన విజయులయేకాక వారి కట్టుదిట్టమైన పరిపాలనా వ్యవస్థ కూడా ఒక ముఖ్యకారణము. వారు ప్రజాస్వామ్య సిద్ధాంతము ప్రకారం స్థానిక సంస్థలను నడిపిరి. చోళుల పరిపాలనా రంగంలో మౌర్యులన్న, గుప్తులన్న, మొగలులను, బ్రిటిష్ వారిని అధిగమించిరి. వారి పాలన ఉదాత్తమైనది. అందుచేతనే ఆచార్య నీలకంఠశాస్త్రి చోళులు బలమైన కేంద్ర ప్రభుత్వ వ్యవస్థను, సంపూర్ణమైన స్థానిక స్వపరిపాలనా వ్యవస్థను మధ్య చక్కని సమన్వయమును, సమతౌల్యాన్ని సాధించారని ప్రశంసించెను.

కేంద్ర ప్రభుత్వము: రాజ్యాంగ తంత్రానికి రాజు సర్వాధికారి యైనను నిరంకుశుడు కాడు. అతడు ప్రజారంజక మైన పాలకుడు. రాజ్యాధికారం వంశపారంపర్యంగా సంక్రమించేది అయినా కేవలం తండ్రి కొడుకు పరంపరలో మాత్రమేకాక అనేక సందర్భాలలో సహోదర పరంపరలో కూడా సంక్రమించేది. రాజు తన జీవిత కాలంలోనే తన కుమారుడినో లేదా సోదరుడినో యువరాజుగా ప్రకటించటం జరిగేది. ఈ యువరాజు పదవి లభించినంత అధికారాన్ని,

విధులను కలిగివున్నట్లు పరిపాలనలోను, యుద్ధం లోను వారు ప్రముఖ పాత్ర వహించినట్లు వారి శాసనాలవల్ల తెలుస్తుంది. బైజాంటైన్ రాచరిక వ్యవస్థలో చోళరాజరికాన్ని పోల్చవచ్చు. రాజు పట్టాభిషిక్తుడవ్వడం వేడుక చాల ముఖ్యమైనది ప్రతి ఒకటి కన్నులపండుగగా జరిగేది. ఈ సందర్భంలో రాజు ఒకటి దాతృత్వాన్ని చూపేవాడు.

రాజప్రసాదంలో బాడీగార్డులలో సహా అనేకమంది సేవకులుండే వారు. చోళుల కాలంలో అంతఃపుర సేవకులు వేలమ్మ (velams) గా పిలువబడి, రాజధానిలో వేరు కాలనీలలో నివసించేవారు.

పరిపాలనకు సంబంధించిన ముఖ్యమైన రాజుల తెలిసిన విధులు సమాహారం "ఉదంకూట్టం" (Udankuttam) చోళచక్రవర్తికి వ్యవహారముల నిర్వహణలో [illegible] తోడి సలహాలను ఇస్తుండేది. రాజ్యవ్యవహారములను రాజు స్వయంగా పరిశీలించి, నోటి ఆజ్ఞలద్వారం చెప్పేవారు. ఈ నోటి ఆజ్ఞలను రాసుకొని, చేరవలసిన ప్రజలకు చేరవేసేందుకు ఒక చాన్సరీ (Chancery) (Olai) ఉండేది. ముఖ్య కార్యదర్శిని "ఒలైనాయగమ్" (Olainayagam) అనేవారు. ఆజ్ఞలను స్వీకరించు వారిని అరయలు చేసేటపుడు చాలా సున్నిత పద్ధతిని పాటించేవారు.

రాజు స్వయంగా పర్యటనలు చేసి పట్టి పాలనావ్యవస్థ 5

పాలనర్థాన్ని మెరుగు పరిచేవాడు.

చోళుల పాలనా యంత్రాంగంలో స్థానిక స్వపరిపాలన విశిష్టతలు సభలు కలిగిన ఉన్నత స్వయంప్రతిపత్తి లో నుండేది. సభలు రెండు స్థాయిలలో రెండుగా ఏర్పడి ఉండేవారు. పెద్ద స్థాయిని ~~[illegible]~~ పెరుందనమ్ (perundanam) అనే, చిన్న స్థాయిని సిరుదనమ్ (sirudanam) అనే ~~అనేవారు~~ రెండు తరగతులకు చెందిన సభలు ఉన్నట్లుగా శాసనాలను బట్టి తెలుస్తున్నది. ఉద్యోగ పదవి వంశపారంపర్యంగా ~~[illegible]~~ వస్తుండేది. వీరి విలువైన సేవలకు ~~[illegible]~~ మరియు ప్రత్యేకమైన వేతనాలు ఉండేవి కాదు. అయితే ఈ ఉద్యోగులకు వేతనాల ~~[illegible]~~ [ధనరూపంలో కాక] కొంత పంటభూమి కేటాయింపు జరిగేది (jivitas)* దీనిని జీవితాలు అనేవారు. అప్పుడప్పుడు కొల్లగొట్టబడిన ధనం కొంత భూమి వారికి కూడా పంచబడేది.

పాలనా సౌలభ్యం కొరకు రాష్ట్రాలను మండలములు (రాష్ట్ర విభాగాలు) గా విభజించారు. ప్రతి మండలాన్ని ~~[illegible]~~ పలు నాడు (Nadu) లు, ప్రతి నాడు ను అనేక కుర్రములు (kurrams) గా విభజించారు. ~~[illegible]~~ గ్రామాలు ప్రత్యేక స్థాయిలో గ్రామ పాలనా యూనిట్ ~~[illegible]~~ పెద్దగా ఉండేవి

* సంఘ భూముల వద్ద గల భూములు జీవితాలుగా ఇవ్వబడేవి.

ఒకానొకప్పుడు ఒక్కొక్క గ్రామము వలె ఏర్పడి ఉండేది. దీనిని తనియూర్ (taniyur) లేదా (tankurram) అనే వారు.
చోళరాజులకు సామంత రాజులు, మండలాలు ఉండేవి.*

రెవిన్యూ: చోళ చక్రవర్తికి భూమి శిస్తు ముఖ్య ఆదాయవనరు. భూమిని సర్వే చేయించడం మొదటి సారిగా, మొదటి రాజరాజ చోళుని కాలంలో జరిగింది. తర్వాత కాలంలో మొదటి కుళోత్తుంగ చోళుడు మళ్ళీ భూమి సర్వే జరిపించి భూమి శిస్తును నిర్ణయించాడు. ప్రతి గ్రామంలో లేదా పట్టణంలో నివాస భూమి విస్తీర్ణం, దేవాలయాలు, చెరువులు, గ్రామ మంద (పశువుల) కాలువలు, శ్మశానలు (sudugadu) మొదలైన వాటికి చెందిన భూమి వదిలిపెట్టి, మొత్తం భూమి విస్తీర్ణం లో నుండి తీసివేసి, శిస్తు విధించే భూమి విస్తీర్ణం నిర్ణయించే వారు. ఈ శిస్తు విధింపబడే భూమిని, భూమి సారము ను బట్టి, పండించే పంటలను బట్టి లెక్కి తరగతులుగా విభజించారు. భూమి శిస్తు పంటలో మూడవ వంతుగా నిర్ణయించబడింది. భూమి శిస్తు ధన రూపంలోగాని, వస్తు (ధాన్య) రూపంలోగాని వసూలు చేసేవారు. గ్రామం మొత్తం ఉమ్మడిగా శిస్తు చెల్లింపు బాధ్యత వహిస్తుంది. భూమి శిస్తు కరణం వసూలు చేయబడేది. ఈ శిస్తు చెల్లించలేని సందర్భాలలో

29.4.04

* వీటిని సామంత రాజులు, ప్రతినిధులు పరిపాలించేవారు. సర్వసాధారణంగా మండలాలు ప్రతినిధులుగా రాజకుమారులను గాని, రాజుకు దగ్గర బంధువులను గాని నియమించబడేవారు.

(* కరణం గాని ...)

భూమిని అమ్మి చెల్లించడం తప్పనిసరి అయ్యేది.

భూమి శిస్తు మాత్రమే కాక, రవాణా అమ్మకపు సరకులమీద పన్ను, వృత్తి పన్ను, ఇంటి పన్ను, వివాహం వంటి శుభకార్యాల సందర్భంలో చెల్లించవలసిన పన్ను, న్యాయపరంగా విధించే జరిమానాలు ఫైనలు మొదలైనవి ఉండేవి* కొన్ని సందర్భాలలో ప్రభువులు తీసుకొనే ప్రజలచేత ఊడిగం చేయించే "వెట్టి" అనే విధానం కూడా అమల్లో ఉంది. మొత్తం మీద చోళుల కాలంలో పన్నుల భారం అధికంగానే ఉండేది. క్రమంగా సామంతులు, స్థానిక పాలకులు ప్రబలి వారి సంఖ్య పెరగడం చేత, ప్రజలపై పన్నుల భారం ఇంకా ఎక్కువ కాసాగింది.

~~చోళ~~ పాలకులు మహాసామ్రాజ్యానికి నీటి వనరులను కల్పించారు.

న్యాయపాలన: గ్రామ న్యాయస్థానాలు, కుల పంచాయతీలు న్యాయపాలన ఉండేవి. రాజు న్యాయస్థానాలు కూడా. న్యాయాన్ని ఆచారాలు జరుపుతూ ఉండేవి. వాడుక (usage), పత్రాలు, సాక్ష్యులు మొ॥ ఋజువుల కారణంగా అంగీకరించబడేవి. నాటి శిక్షలు అంత కఠినంగా లేవు. హత్యకు మరణదండన విధించటం జరిగేది. వ్యభిచారం, దొంగతనం, దొంగ సంతకాలు పెట్టడం, దొంగ సాక్ష్యాలు చెప్పడం మొదలైన స్వల్పమైన నేరాలకు గాడిదపై

(* [illegible] — vertical margin note)

ఊరేగించడం కూడా ఉండేది. రాజద్రోహ నేరాలను
రాజే స్వయంగా పరిశీలించేవారు. అట్టి నేరస్థులను
మరణశిక్ష విధించబడటమే కాక, వారి ఆస్తులు
జప్తు చేయబడేవి. నాటి నిష్పక్షపాతమైన
న్యాయ విధానం అమలులో వుండేది. ఎన్. కె.
అయ్యంగార్ ~~నాటి~~ కాకతీయుల కాలంలో న్యాయపరిపాలనలో జారి
విధానం అమలులో ఉన్నట్లు పేర్కొన్నారు.
జరిమానాలు విధించడం, జైలు శిక్ష వేయడం సాధారణ
నేరాలకు శిక్షలు. చౌ జు-కువా (Chau Ju-kua)
(13వ శతాబ్ది ప్రారంభకాలానికి చెందిన చైనా
రచయిత) ఇలా పేర్కొన్నారు "ప్రజలలో ఎవరైనా
నేరం చేస్తే రాజ దర్బారులోని మంత్రులలో
ఒకరు అతనిని శిక్షించేవారు. నేరము చిన్నదైతే
నేరస్థుని ఒక కొయ్య చట్రానికి బంధించి
50, 70 లేదా 100 బెత్తం దెబ్బలతో శిక్షించే
వారు. తీవ్రమైన, ~~[illegible]~~ ఘోరమైన ~~నేరాలను~~
నేరాలకు తల నరకటం, ఏనుగు చేత తొక్కి
చంపించటం వంటి శిక్షలు అమలులో గలవు."
సైనిక పరిపాలన: చోళులు పెద్ద సైన్యాన్ని, నౌకా దళాన్ని
నిర్వహించారు. సైన్యానికి రాజు సర్వసైన్యాధికారి.
చోళ సైన్యంలో ప్రధానంగా కాల్బలము, అశ్వికదళం,

గజబలం ఉన్నట్లు "మాస్రు క్షేత్ర మహాసేన" అనే (9)
పదం వల్ల తెలుస్తుంది. సైనిక నిర్వహణ కొరకు
సైన్యాన్ని ప్రతీక దళాలుగా విభజించారు. చాళుక్య
దళాలలో స్థిర సైన్యం, ఆ సైన్యానికి ప్రత్యేక
అధికారి అధిపతులుగా ఉండేవారు. సైనిక శిబిరాలు,
త్రమ శిబిరాల వల్ల ప్రత్యేక రక్షణ వహించేవారు.
సైనికులకు లోగల శిబిరాను ఖచ్చిన (contonment)
కటకం లేదా వీడు అని పిలిచేవారు. చాళుక్య
సామ్రాజ్యం ఉచ్ఛస్థితిలో ఉన్నప్పుడు వారికి 60వేల
గజబలం, ఒక లక్ష యాభైవేల సైనికబలం ఉన్నట్లు
తెలుస్తుంది. అరేబియా నుంచి మేలుజాతి అనేక రకం
గుర్రాలను దిగుమతి చేసుకునేవారు కాని వాటి
నిర్వహణలో లోపం వల్ల అవి ఎక్కువకాలం
బ్రతికేవి కావు. రాజు అంగరక్షక బలం వెళైకారర్
అనే సైనికులలో కూడా ఉండేది. సైన్యంలో
నాయక, సేనాపతి, మహాదండనాయక మొదలగు
వివిధ స్థాయిలకు చెందిన అధికారులు ఉండేవారు.
సాధారణంగా చాళుక్యరాజులు స్వయంగా సేనలను నడుపుతూ
దండయాత్రలు నిర్వహించేవారు. పోరాటాల్లో చాళుక్యులు
అతిక్రూరమైన, అనాగరికమైన విధానాలను
అవలంబించేవారు. గ్రామాలను, పట్టణాలను ధ్వంసం
చేయటం, స్త్రీలను సైతం వదలక నిర్దాక్షిణ్యంగా

వహించేది వారని శాసనాల వల్ల తెలుస్తోంది.

రాజరాజ చోళుని కాలంనుంచి చోళ చక్రవర్తులు నౌకాబలాన్ని ఏర్పరచి, దాని ద్వారా కోరమాండల్ తీరం, మలబార్ తీరం, బంగాళాఖాతం పైనా నియంత్రణ సాధించారు. నౌకాదళ ప్రవసరాన్ని గుర్తించిన మొట్టమొదటి భారతీయ రాజులు చోళులే. శ్రీలంక, మాల్దీవులు, లక్షద్వీపాలు, మొదలైన ద్వీపాలను జయించారు. వారు "శ్రీ విజయ రాజ్యం" పై సాధించిన విజయం వారి నౌకాబల దర్పణమని ప్రధాన ~~[illegible]~~ కార్యములు. ఇది దేశ చరిత్రలో ప్రత్యేకమైన చారిత్రక సంఘటన. జావా, సుమిత్రా దీవులలో ~~వర్తక~~ నౌకాబలాన్ని ఉపయోగించి వర్తకవాణిజ్యాన్ని అభివృద్ధి చేశారు. ఈ విధంగా చోళ రాజులు నౌకాదళాన్ని రాజకీయ ప్రయోజనాలకు, వాణిజ్య ప్రయోజనాలకు కూడా ఉపయోగించారు.

వర్తక వాణిజ్యాలు: సైనిక ప్రయోజనానికే, వాణిజ్య వస్తువుల ఎగుమతి దిగుమతులకు ప్రముఖ రేవులలో "పెరువళి" అనే పేరుగల రహదారులున్నాయి. అవి దూరప్రాంతాల పట్టణాలను కలుపుతున్నట్లు శాసనాధారాలున్నాయి. నాటి చోళ సామ్రాజ్యం లోని పట్టణాలనుంచి తూర్పు చైనా, జావ, సుమత్రా) మొదలైన తూర్పు ఇండియా దీవులకూ, మలయా ద్వీపకల్పం వంటి దూరదేశాలకునూ, పడమట

సంక్షిప్తంగా...

నీలకంఠ కటేశ్వర్

1) చక్రవర్తి
2) యువరాజు
3) ఉదయం రుద్రమ.. ఒక్కటై
4) ఉద్యోగస్వామ్యం
5) పాలనా విభాగాలు
   మండలం / వలనాడు
   ↓
   నాడు
   ↓
   స్థలము అనియూరర్
   ↓
   గ్రామం

6) రెవెన్యూ పాలన
- సర్వే
- భూమిని కొలవటం
- పంటలో మూడో వంతు శిస్తుగా
- ధన / ధాన్య
- గ్రామ ఉమ్మడిగా బాధ్యత
- శిస్తు భారం అధికం

7) న్యాయ పాలన
- గ్రామ పంచాయితీలు
  కుల "
  రాజ న్యాయస్థానాలు
- లిఖిత స్మృతి కఠినంగా లేదు
- నిష్పక్షపాతం
- జ్యూరీ విధానం
  S.K. అయ్యంగార్

8) సైనిక పాలన
- మూలప్రతిష్ఠ మహాసైన్యం
- పటాలాలుగా విభజించి
  నిర్దిష్ట సైన్యం .. ప్రత్యేక అధికారి
  క్రమశిక్షణ
  నాయక, సేనాపతి, మహాదండ
  అని క్రమంగా
  నౌకాదళం

9) వర్తక వాణిజ్యాలు
- మోటుపల్లి
- శ్రేణులు
- ఎగుమతి, దిగుమతి సుంకాలు, కొలమానాలు

10) సంక్షేమ పాలన

11) స్థానిక పాలన

ప్రధాన

అతి బల

చరిత్ర

ఈ వా

శ్రీ ము

ప్రధాన స

శాఖల

లోహ

ఈ అంద

అందుచే

తయారీ

ఈ అం

విశేషము

లభించి

ప్రత్యే

చూసి చ

చెరువు

నది న

పంట వా

విస్తృ

సమీపంలో

16 మైళ్ళ

కాలువల

పెంపొంది

అరేబియా, పర్షియా మొదలైన దేశాలతోను ॥
చురుకుగా సముద్ర వాణిజ్యం జరుగుతుండేది.
ఈ వాణిజ్యాన్ని నిర్వహించే వర్తకులు పటిష్టమైన
శ్రేణులు (guilds) గా ఏర్పడి దేశంలోని అనేక
ప్రధాన నగరాల్లోనే కాక, ఇతర దేశాల్లో సైతం తమ
శాఖలను నెలకొల్పారు. వెండి, బంగారు నగలు,
లోహపు ప్రతిమలు, వస్తువులు, వస్త్రాలు మొ॥
ఈ అంతర్జాతీయ వాణిజ్యంలో ముఖ్యమైన సరుకులు.
అందుచేత అనేక ప్రధాన నగరాల్లో ఈ వస్తువుల
తయారీకి చెందిన పరిశ్రమలు వృద్ధి చెందాయి.
ఈ అంతర్జాతీయ వాణిజ్యం వల్ల చోళ చక్రవర్తులకు
పన్నుల రూపంలో సుంకాల ద్వారా గొప్ప ఆదాయం
లభించేది.

సంక్షేమ పాలన: ప్రజోపయోగ పనులు: దేవాలయాల నిర్మాణమే గాక,
చోళ చక్రవర్తులు భారీయెత్తున ప్రజా పనులు,
చెరువులు తవ్వించటం, బావులు త్రవ్వించటం,
కావేరి నది, ఇతర నదులపై డాములు నిర్మించి,
పంట పొలాలకు సాగు నీటికి కాలువలు
నిర్మించారు. రాజేంద్ర I, తన రాజధాని
సమీపంలో త్రవ్వించిన సరస్సు చుట్టూ కట్ట
16 మైళ్ళ పొడవు కలిగి ఉండి, రాతి తూములను,
కాలువలను కలిగి ఉంది. చోళులు [illegible]
పెంపొందించుకొని, సైన్యం కదలికలను, వర్తకులకు

అనువుగా పెద్ద రహదారులు నిర్మించారు. వారు తంజావూరు, గంగైకొండ-చోళపురం, కంచి వంటి పెద్ద నగరాలను కూడ నిర్మించారు.

* చోళుల గ్రామ పరిపాలన లేక స్థానిక పరిపాలన:

స్థానిక పరిపాలనా సౌలభ్యం కోసం చోళులు తమ సామ్రాజ్యాన్ని "మండలాలు" లేదా "వలనాడులు"గా విభజించారు. ఈ మండలాలను రాజ ప్రతినిధులు పరిపాలించేవారు. సర్వసాధారణంగా మండలాలకు ప్రతినిధులుగా రాజకుమారులు లేదా వారిగాని, రాజుకు దగ్గర బంధువులుగాని నియమించబడేవారు. ప్రతి మండలము "నాడులు"గా విభజించబడింది. ప్రతి నాడు తిరిగి "కుర్రములు"గా విభజించబడింది. పాలనా యంత్రాంగములో "గ్రామము" మూల ప్రమాణము (basic unit). పెద్ద పట్టణాలు వేరు వేరు కుర్రములుగా పరిగణించేవి. వాటిని "తనియూర్" (taniyur) అని లేదా "తంకుర్రములు" (tankurrams) అని పిలిచేవారు.

చోళుల పరిపాలనా వ్యవస్థలో విశిష్టమైన లక్షణము గ్రామ స్వపరిపాలన. ఈ గ్రామపాలన నేటి మన పంచాయితీల కంటే ప్రగతిశీలంగా ఉండేది. ప్రతి గ్రామ పరిపాలనా బాధ్యతలను

స్థానిక ప్రజలు గ్రామస్థుల సభ గ్రామసభ. వీరిలో గ్రామ ప్రతినిధులను ఎన్నుకొనే ~~[illegible]~~ ప్రతినిధులు

నిర్వహించుచుండు స్వపరిపాలనాధికారము గలిగిన
(ప్రజాబద్ధ గ్రామములను వెలియు వెలువర్చు) గ్రామసభలు
గలవు. ప్రతి గ్రామము యొక్క పాలనను
నిర్వహించునట్టు (1) గ్రామ సభ (village assembly)
(2) గ్రామ సంఘములు (village committees)
అనెడి రెండు సంస్థలు గలవు. గ్రామ సభ; గ్రామ
సంఘముల సహాయముతో గ్రామ పాలన
నిర్వహింపబడెడిది.

1. గ్రామసభ: గ్రామ సభ గ్రామ పాలనా బాధ్యతలను
నిర్వహించు చుండెను. ఇది "గ్రామ పెద్దల సభ".
ఈ గ్రామ సభ స్వభావము, పని చేయు విధానము,
స్వరూపము గ్రామ, గ్రామములకు మారుచుండెను.
నాలుగు రకాల గ్రామములలో మూడు రకములైన
గ్రామ సభలు కలవు. అవి 1) ఊర్ (Ur)
(2) నగరము (3) సభ లేదా మహాసభ.
'ఊర్' అనే గ్రామసభలో గ్రామములోని భూస్వాములు
అందరు లేక గ్రామంలోగల కుటుంబీకులు అందరు
సభ్యులుగా ఉండేవారు * 'నగరము' అనే
గ్రామసభలో కేవలం వర్తకులు, వ్యాపారులు
మాత్రమే సభ్యులు. బహుమానంగా (gift) గా
ఇవ్వబడిన గ్రామము లేక అగ్రహారము

వంటి శాస్త్రముల మాదిరిగా సభ్యులుగా
కలిగిన గ్రామ సభ ను "సభ" లేక "మహాసభ"
అనేవారు.* సర్వసాధారణముగా గ్రామ సభల
సమావేశాలు గ్రామ దేవాలయములలో జరిగేవి.
కొన్ని గ్రామములలో ఈ సభల సమావేశాలు
గ్రామ కచేరీలలో జరుగుచుండెను. ఈ
సమావేశములలో గ్రామమునకు సంబంధించిన
అంశములను చర్చించి తగిన నిర్ణయములను
తీసుకొనుచుండేవారు. D

గ్రామ సంఘములు: గ్రామ పాలనా నిర్వహణలో
గ్రామ పెద్దలకు సహాయంగా ఉండేవి గ్రామ
~~సమితుల~~ సంఘములు. గ్రామ సంఘముల సభ్యులను
గ్రామ ప్రజలు ఎన్నుకొందురు. గ్రామ సంఘముల
సభ్యులను ఎన్నిక చేయుటకు ప్రత్యేక నియమ
నిబంధనలు గలవు. సర్వసాధారణంగా గ్రామమును
అనేక వార్డులుగా విభజించుదురు. ఈ వార్డులను
"కుడుంబులు" అందురు. ప్రతి వార్డునుండి
ఎన్నికలలో పాల్గొనుటకు అర్హతైన అభ్యర్థులందరి
పేర్ల (జాబితా) పట్టీలుగా తయారుచేయుదురు.

~~ఎన్నికల నిబంధనలు - సభ్యుల అర్హతలు:~~
మొదటి పరాంతకుని కాలంనాటి
క్రీ.శ. 919, 921 సంవత్సరాల నాటి ఉత్తరమేరూర్

* గ్రామసభలను మహాసభ అనే పేరుతో, పాలనా సంబంధమైన సంస్థలుగా అభివర్ణించేవి.

శాసనాల్లో, "ఉత్తరమేరూర్ మహాసభ" చేసిన తీర్మానాలను పొందు పరచడం జరిగింది.
ఈ తీర్మానంలో గ్రామ సంఘముల నిర్మాణము గూర్చి పేర్కొన బడినది. రెండవ శాసనములో మొదటి శాసనము లోని పేర్కొన్న పద్ధతిలో గల లోపాల్లను సవరించి మెరుగు పరచి నట్లు ఉన్నది.

ఎన్నికల నిబంధనలు - సభ్యుల అర్హతలు: గ్రామ సంఘ సభ్యత్వమునకు పోటీచేయు వ్యక్తులు ఈ క్రింది అర్హతలను కలిగివుండ వలెను.

(i) సభ్యులు 35-70 సం॥ మధ్య వయస్సు గలవారై ఉండాలి.
(ii) ఆ గ్రామములో స్వంత గృహము, $1\frac{1}{2}$ ఎకరముల భూమిని కలిగి వుండవలెను.
(iii) అలాగే ధర్మ శాస్త్రములను చదివి వుండవలెను.
(iv) ఆరోగ్యవంతులై, స్థిర బుద్ధులై ఉండవలెను.

సభ్యుల అనర్హతలు: (i) గ్రామ సంఘములో అంతకు పూర్వము వరుసగా మూడు సంవత్సరములు సభ్యులుగా పనిచేసిన వారు
(ii) ఆస్తి పాస్తులను అక్రమోత్తరమైన మార్గాల ద్వారా సంపాదించిన వారు.
(iii) *ఇతరుల వస్తువులు దొంగిలించిన వారు
(iv) ఈ పంచ మహాపాతకములలో దేనినైనా చేసినవారు

(v) అవినీతి ఆరోపణలున్న వారు అనర్హులు.

~~ఎన్నికల విధానాలు~~ లోగడ పేర్కొన్న సభల్లో అధికారయుక్తమైన పదవులు నిర్వహించి అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ అయినవారు, లేదా అధర్మ ప్రవర్తన కలవారు, వారి బంధువులతో సహా ఎన్నికలలో పాల్గొన కుండా బహిష్కరించడం జరిగినట్లు ఉత్తరమేరూర్ శాసనాల వల్ల తెలియుచున్నది.

ఎన్నికల విధానాలు: ఎన్నికలను అభ్యర్థులుగా పోటీ చేయు, అర్హతగల సభ్యులు కొంతమంది తయారు చేయుదురు. అభ్యర్థులుగా పేర్కొన్న వారి నుంచి ఎన్నిక విధానం కుడవోలై అనే పద్ధతిలో జరిగేది. ఒక్కొక్క వార్డు నుంచి పోటీచేయు అభ్యర్థుల పేర్లను చీటీల మీద వ్రాసి ఒక కుండలో వేసి కలిపి, (అందరి సమక్షంలో D) ఒక చిన్న బాలుని పిలిచి, చీట్ల నుండి ఒక చీటీని తీయమంటారు. ఈ విధంగా తీసిన చీటీలో ఎవరిపేరు ఉంటే వారు వార్డుకు ఎన్నికైనట్లు. ఇది లాటరీ విధానమని చెప్పవచ్చు. అనగా అదృష్టంపై ఆధారపడిన ఎన్నిక (vote by lot). N-D ఈ ఎన్నిక ద్వారా గ్రామ సంఘ సభ్యులందరినీ ఎన్నుకొందురు.

ఇట్లు ఎన్నికైన 30 మంది సభ్యులు వారి అభిరుచి, శక్తి సామర్థ్యాలను బట్టి ~~అ~~ కొన్ని స్థాయి

సంఘాలుగా ఏర్పడేవారు. ఇట్టి స్థాయి సంఘము ఇట్టి గ్రామ పాలనా కార్యభారమును చేపట్టును. గ్రామ మిత్రుల స్థాయి సంఘములు సంఖ్య గ్రామ గ్రామములలో వారు తెలియజేసిరి. జాలు తాన నాలుగు ఉన్నట్లు తెలియజేసిరి 10 గ్రామ సంఘముల విషయం తెలియజేయబడినది. ఈ సంఘములు ఆరోగ్యము, విద్య, స్త్రీ శిశు పాలన లోకాయుక్తములు, ఉద్యానవనాలు, భూమి శిస్తు, నీటి పారుదల, త్రాగునీటి సరఫరా మొదలగు గ్రామములను పనిని నిర్వహించేవి. స్థాయి సంఘ సభ్యులను వారియం పెరుమక్కల్ అని పిలిచేవారు.

గ్రామ సంఘములకు ఎన్నికైన సభ్యుల పదవీకాలము ఒక సంవత్సరము. కానీ ఈ నిర్ణీత కాలము పూర్తికాకముందే సభ్యులు ఏదైనా తప్పు గాని, దోషము గాని చేసిన DD వారిని సభ్యత్వమునుండి తొలగించవచ్చు. గ్రామ సంఘములలోని సభ్యులు నిస్వార్థపరులై తమ విద్యుక్త ధర్మమును నిర్వహించేవారు. వీరి సేవలకు ఎటువంటి వేతనం లేదు. ఇట్టి ప్రజాసేవ తోడ దేశసేవయు పరిపాలనా ప్రధాన కర్తవ్యమని నాడు గుర్తింపబడుట అపూర్వ విషయము.

గ్రామ సభల కర్తవ్యాలు విధులు: గ్రామ సభలు గ్రామంలోని అభివృద్ధి విషయములను సంబంధించిన

పర్యవేక్షణలను నిర్వహించును. గ్రామ పంచాయతీలు
కేంద్ర ప్రభుత్వ శాఖలు కావు. గ్రామాలు
గ్రామ పంచాయతీలకు (1) సర్వ స్వతంత్రమైన కలిగి
స్వయం నిర్ణయాధికారాలను కలిగి ఉన్నాయి.
గ్రామ సభ గ్రామంలోని సామాజిక భూములపై
ఆజమాయిషీ హక్కును (2) కలిగి ఉన్నాయి. ఆ గ్రామ
వ్యక్తులకు చెందిన వ్యక్తిగత భూములు (private lands)
సర్వతోముఖ (3) లేని పరిధిలోనిది. అంటే ఆ భూములకు
నీటి వసతి కల్పించడం, వాటిపై భూమిశిస్తు
వసూలు చేయడం, చెట్లు, పశువులు, చేపలు మొదలైన
వాటిని గ్రామ సమిష్టి ప్రయోజనాలకు వినియోగించడం,
లేదా వాటిని సామూహికంగా పంచడం మొదలైన
అధికారాలుండేవి. భూసేకరణ చట్టాలను కేంద్ర
ప్రభుత్వ అధికారాల్లో మార్పులు జరగవలసి
ఉన్నప్పటికి, అట్టి భూసేకరణ చట్టాలకు అవసరమైన
అన్ని ప్రాథమిక (4) పద్ధతులను గ్రామ సభలే నిర్వహించేవి.
గ్రామంలో ఉన్న భూమి (5) పన్ను వసూలు అంచనా వేసేది.
భూమిశిస్తును అంచనా వేయడంలో [struck out]
రాష్ట్రప్రభుత్వాలకు (6) సహకారం అందించేది. భూమిశిస్తు
వసూలు చేయటం (7) కూడా గ్రామసభే. భూమిశిస్తు
బకాయి పడినట్లయితే, ఆ వ్యక్తి భూమిని బహిరంగ
వేలంలో అమ్మివేసి భూమిశిస్తుకు [struck out]
జమచేయును. నీటి వనరులను (8) సంరక్షించడం,

స్వచ్ఛంద సంస్థల మధ్య తలెత్తే వివాదాలను (9) 19
పరిష్కరించడం కూడా ~~[illegible]~~ గ్రామ సభ పరిధిలోనే
ఉన్నాయి. భూమి వర్గీకరణ విషయంలో తలెత్తు
చిక్కులనైనప్పటికీ గ్రామసభ చేపట్టి నిర్వహించేది. (10)
మంచినీటి టాంకు నిర్మాణాలు వంటి గ్రామ
అవసరాలకు పన్నులు విధించే అధికారాలు (11)
గ్రామసభకు కలదు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో
ఇట్టి విధించిన పన్నులను కేంద్ర ప్రభుత్వ
ఖజానాలకు జమ చేయును. గ్రామ సభ, న్యాయ
కమిటీ ద్వారా (న్యాయస్థానాల) తగాదాలను (12)
పరిష్కరించేది. న్యాయ పరిపాలనలో ప్రజాస్వామ్య విధానం
ఉపయోగంలో ఉన్నట్లు తెలుస్తుంది. శిక్షలు కూడా
రాజు కోర్టుల చేత కాని, ప్రత్యేక జడ్జిల చేత కాని
విధించబడేవి. అంతేకాక గ్రామసభ రోడ్లు,
మంచినీటి ~~[illegible]~~ ~~[illegible]~~ వసతుల నిర్మాణాల బాధ్యత,
~~దేవాలయ భూముల నిర్వహణ~~, దేవాలయాలను,
వైద్యశాలలకు దానం చేసిన భూముల నిర్వహణ,
విద్యా వసతులు కల్పించడం మొదలైన ఇతర (13)
పనులు కూడా నిర్వహిస్తూ ఉండేవి.

వర్తకులు, వ్యాపారులు బాగా పై చేయిగా
ఉన్న ప్రాంతాలలో నగరం (~~[illegible]~~ గ్రామ సభ) అని
పిలువబడేది. కొన్ని సందర్భాలలో వివిధ రకాల
గ్రామసభలు ఒకే ప్రాంతంలో ప్రక్క ప్రక్కనే
ఉండేవి. అవసరమైన పక్షంలో వాటి మధ్య సంప్రదింపులు

౫౦సేవ.

తూర్పు చాళుక్యుల కాలంలో గ్రామాలు స్వయం పరిపాలనా కేంద్రాలు గానే, సుసంఘటిత సామాజిక వ్యవస్థకు రూపకల్పనకు కారణమైనాయి. ప్రజల ప్రగతికి, ఆర్థిక వృద్ధికి దోహదపడినాయి.

[illegible]

కానీ 12, 13 శతాబ్దాలలో గ్రామ సభలు వాటి ప్రాధాన్యాన్ని కోల్పోవడం ప్రారంభించాయి. దేవాలయాల(1) వంటి సంస్థలు, పాలక(2) వర్గాలనుండి ఎదురౌతున్న కష్టనష్టాలు, గ్రామ కంటకుల(3) పెరిగిన కార్యకలాపాలు దీనికి దారితీశాయి. కాలక్రమంలో గ్రామ వ్యవస్థలలో రాజకీయ(4) జోక్యం పెరగసాగింది.

ఈ గ్రామ స్వపరిపాలనా విధానం చోళ సామ్రాజ్యం అంతటా అమల్లో ఉన్నట్లు ఊహించవచ్చు. మొదటి పరాంతకుని ఓడించి తొండై మండలాన్ని రాష్ట్రకూటులు ఆక్రమించిన కాలంలో కూడా ఈ విధానం యథాప్రకారంగా వాడుకలో ఉన్నట్లు రాష్ట్రకూట శాసనాల వల్ల తెలియవస్తుంది. రాష్ట్రకూట దండయాత్రల వల్ల ఈ విధానం చెదిరి పోలేదంటే, ఈ గ్రామ పరిపాలనా విధానం చోళ చక్రవర్తులు సృష్టించింది కాదని, అది చాలా కాలంగా సాంప్రదాయకంగా అమల్లో ఉన్న విధానం కావచ్చుని తోస్తుంది.

—— ◦ ——

Q: మొదటి రాజరాజ చాళుక్యుడు

జ: పు.సం. 258 దక్షిణ భారతదేశ చరిత్ర తె.అ.

Q: ఒకటవ రాజేంద్ర (గంగైకొండ) చోళుడు

జ: పు.సం. 260 same book.

Q: మొదటి కులోత్తుంగ చోళుడు

జ: పు.సం. 264 same book.

Q: ఆది శంకరాచార్య:

Q: "Sankaracharya brought about a synthesis of ideas and philosophies" Discuss the statement and analyse the historical significance of his life and thought.

Q: write short essay in not more than 200 words on "The Vedanta of Sankaracharya"

కేరళలోని

జ: శంకరాచార్యుడు క్రీ.శ. 788 లో ఉత్తర ట్రావెన్కోర్ లో గల అల్వాయి (Alwaye) నది ఒడ్డున గల "కాలడి" అనే చోట జన్మించినట్లు విశ్వసిస్తున్నారు. ఇతడు నంబూద్రి బ్రాహ్మణుడు. అతని బాల్యమునందే తండ్రి మరణించినాడు. గౌడపాద (Gaudapada) శిష్యుడైన గోవిందపాదుని ఇతని గురువు. ఇతడు బాల్యమునందే

సన్యసించినాడు. తన జీవితాన్ని హిందూ మతమునకు అంకితం చేశాడు. ఇతను క్రీ.శ. 820 వరకు అనగా 32వ సంవత్సరముల వరకు వయసు వరకు మాత్రమే జీవించినాడు.

ఇతడు భారతదేశము నలుమూలలను యాత్రలు చేసి అన్ని వర్గముల తత్వవేత్తలను, మత తత్వవేత్తలను తన వాదనా పటిమతో చాకచక్యంగా ఓడించి తన తాత్విక చింతనను దేశం నలు చెరగులా వ్యాపించేటట్లు చేశాడు. హిందూ మతములోని అనేక భావములను ఖండించి. ధర్మాన్ని పునరుద్ధరించాడు.

శంకరాచార్యుని గొప్పతనము అతని అద్వైత శైలిన వ్యాఖ్యానములో ఉన్నది. తర్కపరమైన వాదనను మండించుట కాదు, కాని మాటలను, వాక్యములను ఉపమానములతో వ్యాఖ్యానించుట, పైకి పరస్పర విరుద్ధముగా ఉన్నట్లు తోచుచు ఉపనిషత్తులలోని ప్రకరణములను, ఒకదానితో ఒకటి అనుబంధముగా ఉన్నవని అంగీకరింపజేశాడు. బౌద్ధ, జైన మతములను ఖండించాడు.

ఈని తర్వాత [illegible] 39 [illegible] బౌద్ధ మతములలో వలె హిందూ మతములో సన్యాసి పద్ధతిని వ్యవస్థను (ascetic order) ఒక వ్యవస్థ కల్పించాడు. దేశములో వివిధ ప్రాంతాలలో అనేక మఠములను స్థాపించాడు. ఈ మఠములు ఆయన బోధనలను వ్యాప్తి చేయుటకు ఉద్దేశించబడ్డాయి.

వాటిలో మైసూరులోని శృంగేరి మఠము, చెన్నై సమీపాన కంచి మఠము, కథియవార లోని ద్వారకా మఠము, ఒరిస్సాలోని పూరీ మఠము, హిమాలయాలలోని బదరీ మఠము ప్రఖ్యాతిగాంచినవి. శంకరాచార్యుని మత విధానమును "అద్వైత సిద్ధాంతం" అందురు.

30.4.04

రామానుజాచార్య:

వైష్ణవమత పునరుజ్జీవనానికి కృషిచేసిన వైష్ణవ సన్యాసుల్లో ప్రముఖుడు రామానుజుడు. ఇతడు సనాతన హిందూ మతానుయాయి. రామానుజుడు ఒక తమిళ బ్రాహ్మణుడు. ఇతడు క్రీ.శ 1017 లో చెన్నై సమీపములోని శ్రీ పెరుంబుదూర్ లో జన్మించాడు. ఇతడు ప్రారంభంలో తత్త్వశాస్త్రమును శంకరాచార్య మార్గమునకు చెందిన కంచి పురానికి చెందిన యాదవప్రకాశ వద్ద నేర్చాడు. కాని అనతి కాలంలోనే రామానుజుడు తన గురువు బోధనలతో ఏకీభవించక శ్రీరంగం, మఠం (మార్గము) పై ఆకర్షితుడయ్యాడు. శ్రీరంగం వద్ద మఠాధిపతిగా యామునాచార్యుని వారసుడయ్యాడు. తన జీవితకాలంలోనే ఇతడు మంచి బోధకునిగా, నిర్వాహకునిగా ప్రఖ్యాతిగాంచి తన ప్రతిభను చాటాడు. తన బోధనలలోను, రచనల్లోను ఇతడు శంకరాచార్యుని మాయావాదమును ఖండించాడు. ఉపనిషత్తులు కేవలాద్వైతమును బోధించవని నిరూపించాడు. ఇతడు విశిష్టాద్వైత తత్త్వమును నిర్మించినాడు. ముక్తికి జ్ఞానమార్గమన్న శంకరాచార్యుని భావనలో

రామానుజుడు ఏకీభవించలేదు. మోక్ష సాధనకు ఉన్న మార్గాలలో జ్ఞానమార్గంకూడా ఒక సాధనమని రామానుజుడు భావించాడు. భగవంతుడికి పూర్తిగా అంకితమయ్యే సంపూర్ణ భక్తిమార్గమే భగవంతుణ్ణి చేరుకోవడానికి అసలైన రాజమార్గమని రామానుజుడు భావించాడు. భగవంతుడిలో సంపూర్ణంగా లీనమయ్యే వ్యక్తిగత భక్తిమార్గాన్ని రామానుజుడు ప్రచారించాడు. జీవాత్మ, పరమాత్మ ఒకటేనని, ~~పరమాత్మ~~ ~~సృష్టించిన~~ జీవాత్మ, పరమాత్మచే సృష్టించబడలేదని పరమాత్మనుంచి ఉద్ధరింపబడినది (బయల్వెడలినదని) మోక్షము జీవాత్మ, పరమాత్మలో లీనమవ్వడం వలన ద్వారా కాక, పరమాత్మ సన్నిధిని చేరటం వలన సిద్ధిస్తుందని నిర్ధారించి చెప్పాడు.

హిందూ తాత్విక ఆలోచనా ధోరణి, భక్తిమార్గం భిన్నంగా కనిపిస్తున్నా, రెండింటి మధ్య అవినాభావ సంబంధం ఏర్పరచిన వాడు రామానుజుడు. భక్తి తత్త్వములలో వలెనే దేవుడు ప్రేమతో నిండినవాడని, క్షమాగుణము కలవాడని భావించబడినది. భక్తునికి, భగవంతునికి మధ్య సంబంధము తాత్త్విక మాటలలో చెప్పబడినను, అది పూర్తిగా ~~వ్యక్తి~~ ప్రేమపై ఆధారపడిన వ్యక్తిగతమైన సంబంధం.

(బ్రాహ్మణులు) (రెండవ జన్మనెత్తినవారు)

వేదములు చదువుటకు అర్హులనే భావనలో రామానుజాచార్యులు సమ్మతమున్నారు, కులాల దేవాలయ ప్రవేశము కల్పించి, పూజలు చేసుకొనే అవకాశం కల్పించాలని చూశారు. ఇది అందరూ అందరూ ఆమోదించకపోయినా, సంవత్సరంలో ఒకరోజు మాత్రమే, కులము చే వెలివేయ బడిన వారికి (outcastes) దేవాలయ ప్రవేశము కల్పించబడేటట్లు చేయగలిగారు. తన మత ప్రచారమునకు రామానుజుడు కంచి, శ్రీరంగం, తిరుమలలను ప్రధాన కేంద్రములుగా చేసుకున్నారు. అంతేకాక రామానుజుడు భారతదేశం అంతటా పర్యటించి తన బోధనలు వ్యాప్తికి కృషి చేశారు. తద్వారా ఆయన మతం (cult) ఉత్తర భారత దేశంలో కూడ పేరు పొందింది. కాని శంకరాచార్యుడు నెలకొల్పిన విధంగా తన తత్వాన్ని దేశం అంతటా నెలకొల్పలేకపోయాడు. చోళచక్రవర్తులు తీవ్రమైన శైవ మతాభి-మానం కలవారు. అందుచేత రామానుజాచార్యుల ఉద్యమాన్ని వారు సహించలేదు. వారివల్ల అనేక బాధలు పడుతూ, చివరకు 1098 లో రామానుజాచార్యులు చోళదేశాన్ని వదిలి కర్ణాటకాన్ని చేరుకున్నారు. ఆయన ప్రభావంతో జైనమతావలంబి అయిన హొయసల రాజు విష్ణువర్ధనుడు వైష్ణవమతం

స్వీకరించారు. 12వ శతాబ్దంలో రామానుజాచార్యం బలపడింది. రామానుజుడు మెల్కోట్ (Melkote) వద్ద చక్కగా నిర్మించబడిన మఠాలను స్థాపించాడు. ఈయన ~~చోళుల~~ మరల క్రీ.శ 1122 లో శ్రీరంగానికి తిరిగివచ్చి 1137లో మరణించాడు వరకు అక్కడ మహాచార్యునిగా విశిష్టాద్వైత మత ప్రచారంలో కాలం గడిపారు. దక్షిణ భారతదేశంలోని వైష్ణవాలయాల్లో రామానుజా-చార్యులు నేటికి పూజలందుకుంటున్నారు.

Q: భారత్‌పై దండయాత్రలకు మహమ్మద్ ఘోరీ ఉద్దేశాలు ఏవి?

జ: చూ.పే. 74 of J.L. Mehta vol-I.

Q: Given an estimation of Muhammad Ghori.

జ: చూ.పే. 82 of J.L. Mehta vol-I.

Q: What are the causes for success of Turks.

జ: చూ.పే. 83 of J.L. Mehta vol-I.

Q: Village communities in the South.

జ: చూ.పే. 29 Brilliant set 4.

Also చూ.పే. 36 of 3. కృష్ణారెడ్డి పుస్తకం.

Q: Kalhana, the Historian:

kote) జ: కాశ్మీరు కు చెందిన కల్హణుడు 12 వ శతాబ్దం మధ్య భాగానికి చెందిన వాడు. ఇతడు తన
1122 రాజతరంగిణి ద్వారా మనకు కాశ్మీరు కు చెందిన రాజుల చరిత్రను ప్రారంభం నుండి తన కాలం వరకు గ్రంథించాడు. చారిత్రక కావ్యాలలో రాజతరంగిణి ప్రసిద్ధి గాంచినది. అతని కావ్యరచన క్రీ.శ. 1150 నాటికి పూర్తి చేశాడు.

భారత చరిత్రకారులలో గొప్పవాడైన కల్హణుడు జీవించిన కాలం మాత్రం కాశ్మీర చరిత్రలో ఉద్రిక్తతరమైనది. "కాశ్మీర నీరో" గా పేరుగాంచిన హర్ష రాజు పాలనలో కల్హణుని తండ్రి మంత్రి గా ఉండేవాడు. అతనికి అన్ని అవకాశాలు కలిసొచ్చాయి. అతనికి తన దేశం గురించి తెలుసు. ప్రజా విషయాల గురించి కూడా బాగా తెలుసు. తన దేశ భౌగోళిక స్వరూపము
KS. గురించి, ప్రదేశాల వృత్తాంతం గురించి పరిశీలించే అవకాశం లభించింది. కాశ్మీరు యొక్క సమకాలీన చరిత్ర, యొక్క లోటుపాట్లను బాగా అవగతం చేసుకున్నాడు. పూర్వతన అవశేషాల పట్ల అతనికి ఆసక్తి ఉంది. జన్మతః బ్రాహ్మణుడైన శివభక్తుడు అయిన ఇతనికి పక్షపాత ధోరణి ఏ మాత్రం లేదు. అతడు పురాణాలను, ప్రాచీన కవుల గ్రంథాలను, అంతకు పూర్వమున్న చరిత్రకారుల గ్రంథాలను, ఇతర శాస్త్రాలను క్షుణ్ణ

చదివాడు. అతని చరిత్ర పఠనం బిల్హణుని విక్రమాంకదేవ చరిత, బాణుని హర్షచరిత, కాశ్మీరుకు చెందిన పెక్కు చారిత్రక గ్రంథాలు మొదలైన వాటితో ప్రారంభం అయింది. కాశ్మీరుకు చెందిన చారిత్రక గ్రంథాలలో గల లొసుగులు, తేడాలు మొదలైన వాటిపట్ల పరిచయం చేశాడు. అతనికి అప్పటి కాలానికి లభ్యమైన స్తోత్రములు, తదితర రికార్డులు పరిశీలించాడు. అంతటితో ఆగక అతడు పురావస్తు అవశేషాలను అతి జాగ్రత్తగా పరిశీలించాడు. అతడు వాటిని గురించి వ్రాసిన వివరాలు ఆధునిక పరిశోధకులకు, ఆవిష్కర్తలకు మార్గదర్శకమైనవి. అంటే ఆశ్చర్యపడవలసినదేమీ లేదు అనేది అతిశయోక్తి కాదు. అతడు శాసనములను చదవటం కనిపెట్టాడు. తనకు లభ్యమైన రాగి-రేకులను చదివాడు. చివరకు కాశ్మీరుకు చెందిన పురాతన నాణేములను కూడ విస్మరించలేదు.

రాజతరంగిణిలో కొన్ని లోపములుండవచ్చు. ఒక విమర్శకుడు దీనిలో అసంభవాలు, అతిశయోక్తులు, అంధవిశ్వాసాలు, మంత్రములు మ్యాజిక్ లాంటి క్రియలు ఇటువంటి సంఘటనలు లేకుండా పొందుపరచబడినాయని విమర్శించాడు. ఉదాహరణకు రణాదిత్యుడను రాజు 300 సంవత్సరాలు పరిపాలించాడని చెప్పబడినది. ప్రారంభపు కాలానికి ~~చెందిన~~ చెందిన ఒక్కొక్క రాజులను

ఇటువంటి వ్యాఖ్యలు లేకుండా పొందుపరచడం జరిగింది. ఇన్ని అంశాలలో కల్హణుడు పనిష్ఠానాడే అన్నిటినీ నమ్మినట్లు కనిపిస్తాడు. కాశ్మీరు యొక్క ఆదిమానవ సంబంధమైన రాజులలో గల ఉల్లేఖ పురాణాల వరవడిలో రాస్తున్నా-పోయినట్లు అనిపిస్తాడు. కాని 7వ శతాబ్దము నుండి అతడు నిదానముగా ఆచి తూచి అడుగేసినట్లు కనిపిస్తుంది. అయితే అక్కడక్కడ అలా వక్రీకరించినట్లు అనిపిస్తుంది. అతడు ఇచ్చిన భూమనజ్ఞాను-క్రమానికి (chronology) ఒప్పుగనే ఉన్నది. క్రీ.శ. 837 నుండి శతాబ్దిక గతం సంవత్సరాలలో తేదీలు ఖచ్చితంగా ఉన్నాయి. క్రీ.శ. 855 నుండి ప్రతి రాజు పాలన యొక్క ప్రారంభాన్ని, ముగింపు కాలాన్ని సంవత్సరం, నెల, తారీఖులు ఖచ్చితంగా ఇవ్వబడ్డాయి. వృత్తాంతము కూడ పూర్తిగా నమ్మదగినది. కల్హణుని సమకాలీన చరిత్ర భాగమంతా అతని ప్రత్యక్ష అవగాహన పైన, పరిశీలనపైన ఆధారపడినది.

మొత్తంమీద చూస్తే కల్హణుని నిష్పాక్షికత, స్వతంత్ర ప్రవృత్తి మనకు స్పష్టంగా తెలుస్తాయి. తనకు లభ్యమయ్యిన వాటిని కూడ నిజాయితీగా విమర్శించడం మనకు

గా చరిస్తుంది. హర్ష రాజు పట్ల కూడ అతడు
నిరాటంకంగా ఉన్నట్లు తెలుస్తుంది.]

[అతడు మరుగున పడిన కథలు చెప్పడు. అయితే చరిత్ర సృష్టించిన వారి, వారి సమాచారాల గురించిన సమాచారాలను, ఆయా వ్యక్తులను చర్చిస్తాడు. అతడు నిష్పక్షపాత అంశాలను ఎట్టి సందేహము లేకుండా చెప్పలేడు. ~~సాధా~~ అతని సాధారణ వ్యక్తుల గురించి కూడ ప్రశంసించి వ్రాయలేదు! అతడు కేవలం విశ్లేషకుడు కాని, పురాణములు రచించిన వాడు కాదు. అతడు ~~నిష్పక్షమైన చరిత్రకారుడు. కొన్ని అంశాలను~~ అధునాతన ప్రమాణాలలో పరిశీలించినట్లు కొన్ని అంశాలలో అతడు విఫలమైనట్లు కనిపించవచ్చునేమో కాని మొత్తంమీద అతడు నిజమైన చరిత్రకారుడు. అతడు ఎనభై ~~సం~~ ఏండ్లు జరిగిన సంఘటనలను రికార్డు చేయటంలో పరిణతమైన మనస్సు సంతరించి వినియోగించాడని అతని రాజతరంగిణి మనకు తేటతెల్లం చేస్తుంది.]

1.5.04

Q: Sawai Jai Singh, The astronomer

జ: జైపూర్ మహారాజు సవాయ్ జై సింగ్ II

పరిపాలనగల రాజనీతిజ్ఞుడు, గొప్ప పండితుడు, విజ్ఞానవేత్త అన్నిటికీ మించి వైజ్ఞానికంగల ఖగోళ శాస్త్రవేత్త. బాల్యం నుంచి అతడు ఖగోళశాస్త్రంలో ఎనలేని అభిరుచిని కలిగి ఉండి, హిందూ, అరబ్బీ, పాశ్చాత్య పద్ధతుల ఖగోళ శాస్త్రాలను శ్రద్ధగా చదివి ఆకళింపు చేసుకున్నాడు. అతని గ్రంథాలయంలో అనేక రకాల ఖగోళ గ్రంథాలు ఉన్నాయి. టోలెమీ (Ptolemy) రచించిన "అల్మజెస్ట్", యూక్లిడ్ (Euclid) రచించిన "ఎలిమెంట్స్" (అరబ్బీ భాషలోనివి) లాంటి ముఖ్యమైనవి పరిచయం ఉంది. మరాఘ (Maragha) ఖగోళ శాస్త్రవేత్తల పరిశీలనలు ప్రముఖమైన నాసిర్ అల్-దిన్ అట్-టుసి (Nasir al-Din at-Tusi), అల్ గుర్గాని (Al-Gurgani), జామ్‌షిద్ కాషి (Jamshid Kashi), ఉలుగ్ బేగ్ (Ulugh Begh) - మొదలైన వారి రచనలు కూడా అధ్యయనం చేసుకున్నాడు. అతడు అరబ్బీ ఖగోళశాస్త్రంలో ఖగోళ పరిశీలనా విధానాలను బాగా ప్రభావితుడై, 'మారఘ' పద్ధతిలో లాగ ఖగోళ పరిశీలనలు చేయడానికి ఉపక్రమించాడు.

ఆ కాలం నాటికి అందుబాటులో ఉన్న కొన్ని పాశ్చాత్య దేశాల ఖగోళ శాస్త్ర గ్రంథాలను కూడా సేకరించి, పరిశీలించాడు. వాటిలో ఫ్లామ్‌స్టీడ్స్ హిస్టోరియా కొయిలెస్టిస్ బ్రిటానికా (Flamsteeds Historia Coelestis Britannica), లా హైర్స్ టాబులే ఆస్ట్రొనామికే (La Hire's Tabulae Astronomicae) పేర్కొనదగినవి. వీటితోపాటు అరబిక్ ఖగోళ శాస్త్ర ~~గ్రంథ~~ గ్రంథములను (నాసిర అల్ తూసి, ఉలుగ్ బేగ్ లాంటి వారివి) కూడా చదివినాడు.

జై సింగ్‌కు ఖగోళశాస్త్రంలో గల ఆసక్తి కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాలేదు. అతడు అనేక చక్కని సామర్థ్యం గల వేధశాలల (observatories)ను ఏర్పాటు చేయడం ప్రారంభించాడు. తద్వారా అనేక పరిశీలనాంశాల సమాచారంతో ఖచ్చితమైన పంచాంగాలు, ఇంకా ఖచ్చితమైన ఖగోళ పట్టికలు తయారు చేయడం వీలవుతుందని భావించాడు. జై సింగ్ ఆస్థాన ప్రధాన ఖగోళ శాస్త్రవేత్త అయిన జగన్నాథ, రాజా జై సింగ్ ఖగోళశాస్త్ర పరికరములను ఉపయోగించటంలో కడు నేర్పరి అని, గ్నోమలు, ఇతర ఖగోళ పరికరాలలో వంటలో తెలివిగా నూతన పద్ధతులను, విధానాలను

ఆవిష్కరించగలరని పేర్కొన్నారు. రాజా సవాయ్ జై సింగ్ II, జైపూర్, ఢిల్లీ, ఉజ్జయిని, వారణాసి, మధుర లలో ఖగోళ అబ్జర్వేటరీలను ఏర్పాటు చేశాడు. వీటిలో సమ్రాట్ యంత్ర ము (భారీ దయల్), జై ప్రకాష్ (అర్ధగోళ డయల్), దక్షిణోత్తర భిత్తి యంత్ర (మెరిడియన్ వృత్తము), షష్ఠాంశ యంత్ర (sex-tant), రాశి యంత్ర (zodiac dial) మొదలైన, అతి భారీ పరికరాలను పెద్ద సంఖ్యలో రాతి పనిలో (masonery) నిర్మించాడు. అతని పర్యవేక్షణలో, దక్షకులలో పనిచేసే అతని ఖగోళ శాస్త్రవేత్తల జట్టు పరిశీలనలను జరిపిన తరువాత అతని ఖగోళ పట్టిక (astronomical table) లను ప్రాణం పోశాడు. ఈ పట్టిక పేరు జిజ్ మహమ్మద్ షాహి (zij Muhammad Shahi). గ్రంథ పార్శీ, సంస్కృత భాషలలో సాధారణంగా లభ్యమై ఉపయోగించే చేయబడింది. సవాయ్ నరగాని, & మక్కీని, లాహిరె ఆల చంద్ర ఆస్తుర పాఠాల ఆధునిక ... పట్టికలతో గానీ, హిందూ గ్రంథాలతో గానీ, పాశ్చాత్య పట్టికలతో గానీ చూపిన నక్షత్రాల స్థానాల తేడాలను, పరిశీలన ద్వారా నిర్ధారించిన అంకెలతో పోల్చినప్పుడు

రాజా జై సింగ్ చాలా సందర్భాలలో తేదీలున్నట్లు
తెలుస్తున్నది. అయితే ప్రమాణాలు వాడబడిన
విషయంలో వేసిన లెక్కలు, పరిశీలనాంశాలతో
సరిపోతుంటాయి. ఈ కారణంగా మెరుగుపరచిన
జిజ్ తయారీకి అతని ప్రత్యేక ఆవశ్యకత
ఏర్పడింది.

అతను accuracy కు (కచ్చితత్వానికి) ప్రాధాన్యత
ఇచ్చాడు కనుక పెద్ద పరికరాలు తయారు
చేసిన కారణాలు:

(i) పెద్ద పరికరాలు పైభాగంలో చిన్నవిగా ఉండాలి
(ii) నిమిషాలు (minutes)గా విభజించవలసి ఉండటం
(iii) వాటి అక్షాలు (axes) కదలికలను లేకుండా చేయటం
(iv) వృత్తాల కేంద్రాలు మార్చుకుండా ఉండటం
(v) పరికరాలు చలనము జరిగినప్పుడు

ఈ కారణాల వల్ల అతను చాలా
స్థిరంగా అమర్చబడిన జై ప్రకాశ్,
రామ్ యంత్ర, సమ్రాట్ యంత్ర మొదలైన
పరికరాలలో ఢిల్లీలో (దార్ ఉల్-సుల్తానేత్
షా జహనాబాద్) ఎంతో కచ్చితంగా ఉండేటట్లు
అబ్జర్వేటరీ ఏర్పాటు చేయబడింది. దీని ద్వారా,
[illegible] పరిశీలనాంశాలు గుణించే సమయాలు.
ప్రతిలేఖనాలలో [illegible] లెక్కించిన అంశాలకు, పరిశీలనాంశాల

మధ్యగల లేదా అవలంబించబడింది.

శాస్త్ర సంబంధమైన నాలెడ్జి, సాంకేతిక పరిజ్ఞానము ఎక్కడ ఉన్నా వాటిని గ్రహించి ఆకళింపు చేసుకోవడం ద్వారా శాస్త్రరంగంలో పురోభివృద్ధి సాధించడం జరుగుతుందని రాజా జైసింగ్ నిరూపించాడు. తను హిందూ శాస్త్ర పఠన పోషకుడైనప్పటికీ కూడా, అరబ్బీ ఖగోళ శాస్త్రాన్ని మెచ్చుకున్నాడు. అల్లే క్రైస్తవ యూరోపా దేశాలలో వచ్చిన శాస్త్ర పరిశోధనలను కూడా ఆకళింపు చేసుకునేందుకు ప్రయత్నించాడు. పోర్చుగీస్ జెసూట్ అయిన ఫాదర్ ఫిగురెడో (Figueredo) ను 1728/29 లో ఖగోళ శాస్త్ర సమాచారం సేకరించటానికి యూరోపా పంపాడు. చందర్‌నాగూర్ (Chandernagore) లో ఉన్న ఫ్రెంచ్ జెసూట్ మిషనరీ, మంచి ఖగోళ శాస్త్రవేత్త అయిన ఫాదర్ బౌదియర్ ను జైపూర్ కు ఆహ్వానించాడు.

రాజా జైసింగ్ తన ఆస్థాన ఖగోళవేత్త అయిన జగన్నాథ (1652 లో) చేత అరబ్బీలో ఉన్న టాలెమీ అల్మాజెస్ట్, యూక్లిడ్ ఎలిమెంట్స్‌ను సంస్కృతంలోకి తర్జుమా చేయించాడు.

ఈ విధంగా 18వ శతాబ్దం ప్రారంభంలో ఖగోళ శాస్త్రం పట్ల ఒక కొత్త ఆసక్తిని జైసింగ్

దీర్ఘకాలంలో కలిగించాడు. అయితే అతను
చేసిన సుందరమున, అతని ~~అనుయాయులు~~
సహచరులు కూడ నాదిర్షాన్ని ~~వారిలోనే మం~~
అత్యల్పమైన కృషి, 1743 లో అతని
అకాల మరణం వల్ల విస్తారగా ఆగిపోయినవి.

ఘజని రాజ్య స్థాపన:

Q: ఘజని మహమూద్, అతని దండయాత్రల స్వభావం,

ఘజని మహమూద్ దండయాత్రల కాలంనాటి
భారతదేశ పరిస్థితులు, ~~ఘజని~~
భారత దేశంపై ఘజని మహమూద్ దండయాత్రలు
మహమూద్ దండయాత్రల ఫలితాలు చూ.పే. 63 J.L. మెహతా vol-I
మహమూద్ ఘనత (లేదా అతనిపై అంచనా)

జ: చూడు విక్రమ సీరీస్ IBA గైడ్ పే.10
(13వ చాప్టర్ లో పేజి 10).

Q: a) అరబ్బుల సింధు దండయాత్రకు కారణాలేవి?
b) సింధ్ అరబ్బుల వశమవటానికి కారణాలు?
c) అరబ్బుల దండయాత్ర ఫలితాలేవి?

జ: చూడు విక్రమసీరీస్ IBA గైడ్ p-3 (13వ chapter)

Q: ఇండియాపై దండయాత్రలలో ఘజనీ మహమూద్ ఉద్దేశ్యాలేవి? అవి ఎంత వరకు నెరవేరినవి?

జ: చూ.పే. 61 J.L. Mehta vol-I.

2.5.08

Commerce - Mercantile groups and guilds; Towns (క్రీ.శ. 750 to క్రీ.శ 1200)

జ: ఈ కాలంలో వర్తక వాణిజ్యాలలో ఉధృతా అంతరించలేదు కాని లక్షణమార్పులు వచ్చాయి. ~~వాటిలో~~ వాణిజ్య కార్యకలాపాలు (1) గ్రామాలు ఆర్థికపరంగా స్వయం-సమృద్ధి చెందటం. స్థానిక అవసరాలకు మించి ప్రజల యొక్క ఉత్పత్తి చేయటానికి రైతులు సుముఖంగా లేకపోవటం. అవసరానికి మించి (2) ఉత్పత్తి, చేస్తే భూస్వాములు అధిక భాగం ఉమ్మడి చేస్తారనే భయం రైతులను పీడించింది. ~~గ్రామీణ స్వయం~~ సమృద్ధి చెంది, అధిక తక్కువ స్థానికంగా (3) అనేక రకాల నాణేలు, కొలతలు వాడుకలోనికి రావటం కూడ వర్తకానికి ఆటంకం అయింది. దూర ప్రాంతాల వర్తకము అధిక కష్టం అయింది. కాగా రాజులు, ~~గ్రామీణ~~ భూస్వాములు లేని వద్ద ఉన్న (4) ధనాన్ని విలాసవంతమైన, అలంకరణలతో కూడిన పెద్ద పెద్ద భవనాలు, భోగ దేవాలయాలు, వాటికి నిర్వహణకు అన్నల శిల్పాలకు వినియోగించారు. హస్తకళావస్తువుల ఉత్పత్తి చేయటానికి, వర్తకులకు ధనం ఇవ్వలేదు హస్తకళావస్తువుల ఉత్పత్తి తగ్గిపోవటం కూడ వర్తకం వెనుకబడటానికి కారణం అయింది. [illegible]

(5)

రాజ్యాల వల్లకూడా వర్తక వాణిజ్యాలు క్షీణించాయి.
కాని క్రీ.శ. 11, 12 శతాబ్దాలలో వ్యాపారం కొంత ఉత్తేజాన్ని పుంజుకొంది

ఇండియాలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి, విదేశీ సామ్రాజ్యాల మధ్య వర్తక వ్యాపారాలు ఎలా నిర్వహించబడేవనే దానికి వివరాలు మనకు సరిగా లభ్యంకావడంలేదు. పాలకులకు లేదా పొరుగు రాజ్యాలలో లభించే ~~క~~ ఉత్పత్తుల అవసరం ఉంటూ ఉండేది. విదేశీ రాజ్యాలతో సత్సంబంధ దౌత్య సంబంధాలుండటం వల్ల వర్తకం సాగటం, దౌత్యవేత్తలను పంపటం జరుగుతూ ఉండేది.

(7) ఇల్టుట్మిష్ అనేక రకాల నాణాలు [illegible] వెండి 'టంకా', రాగి 'జిటాల్' అనే నాణెములు ఇతని కాలంలో వాడుకలోకి వచ్చాయి.

(8) ఇలాంటి యుద్ధ విద్య సాంప్రదాయం గురించి

మడులు. వీరి విద్యలు. అయితే వీరు మాత్రమే కాదని కొందరి అభిప్రాయాలు ద్వారా పరంపర సహనంలు లేవని చెప్పవచ్చును. అలాంటి ప్రవర్తన హిందువుల పట్ల కఠినంగా ఉండేదిగాని, క్రూరంగా ఉండేది కాదని తెలుస్తుంది. భిల్సా (Bhilsa), ఉజ్జయిని (మహాకాల దేవాలయం) లాంటి బ్రహ్మాండమైన హిందూ దేవాలయాలను ధ్వంసం చేసినాడని విగ్రహాలను పగులగొట్టేడు. ఇలాంటి పరిపాలనలో హిందువుల పట్ల వారి స్వభావం నచ్చలేదు, పరిపాలనలో వారి సహకారాన్ని పొందలేకపోయాడు.

ఇల్తుట్మిష్ బానిస వంశ రాజులలో అగ్రగణ్యుడు కాదని కొందరు చరిత్రకారుల అభిప్రాయం. అతను ఎంతటి యోధుడైన బలవంతుడైన చండీలు, సోలంకీల చేతిలో పరాజితుడైనాడు. అలాంటి స్వభావము గలవాడు. అనేకమైన చాలా దాడులలో భిన్న అభిప్రాయాలున్నను, నిష్పక్షపాతంగా ఢిల్లీ సామ్రాజ్య సింహాసనాన్ని అధిష్టించి, ఆ నిష్పక్షపాతంగా ధైర్య సాహసాలతో అధిగమించి, శైశవదశలో గల ఢిల్లీ సామ్రాజ్యాన్ని సంరక్షించి, తన వంశీయులకు పాలనాధికారాన్ని అందించి, చరిత్రలో చిరస్థాయిగా నిలిచినాడు.

Q: మంగోలు బాల్బన్ సాధించిన కార్యాలేవి?

A: నాసిరుద్దీన్ మహమూద్ క్రీ.శ. 1246-1265

వరకు ఢిల్లీ సుల్తానుగా ~~ఉన్నప్పుడు~~ ఉన్నప్పుడు బాల్బన్ ప్రధాన మంత్రిగాను, 1249 నుండి డిప్యూటీ సుల్తాన్‌గాను ~~పరిపాలన~~ వ్యవహరించినాడు. నిజానికి అధికారమంతా బాల్బనే చెలాయించేవాడు. (de facto ruler) మధ్యలో 1253-54 మధ్య కాలంలో ఒక సంవత్సరం పాటు మాత్రము రైహాన్ అను నాయకుడు ప్రధానమంత్రిగా వ్యవహరించాడు.

బాల్బన్ పాలనా విషయాలలో మొదటి నుండి కఠినమైన, దృఢమైన వైఖరిని అవలంబించాడు. అతడు ~~అతి~~ భద్రత గల మంత్రాంగాన్ని ఏర్పాటు చేశాడు. రాజ సైన్యాన్ని పటిష్ట పరచి, అంతర్గత విదేశీ విధానాలలో బలమైన వైఖరిని అనుసరించాడు. ~~అవలంబించాడు~~ మిన్హాజ్ (Minhaj) కథనాన్ని(1) అనుసరించి, ప్రతి ~~ఏట~~ సంవత్సరం శీతాకాలంలో సుల్తాను ~~...~~ భారీ సేనలతో బాల్బన్ అధికారంలో శత్రువుల పైకి దండయాత్రలు వెడలేవాడు. ఈ సైనిక కార్యకలాపాల ఫలితం ఏమైనప్పటికీ, ప్రజల హృదయాలలో ~~ఈ~~ ~~విధానము ఉత్సాహాన్ని~~, ముఖ్యంగా ఢిల్లీ వాసుల ~~హృదయాల~~లో ఈ విధానము ఒక ఉత్సాహాన్ని ప్రోది చేసింది. ఇక్తాలలో(2) (పరగణ జరిపిన) పరిపాలన మెరుగయింది. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠ ఇనుమడించింది. సామ్రాజ్యము

విచ్ఛిన్నములు కాకుండా కాపాడబడింది.

ప్రావిన్సులపై సుల్తాన్ ఆధిపత్యాన్ని

(3)

దృఢతరం చేయడం. అలాను బెంగాల్ పాలకుడైన తుఘ్రిల్ ఖాన్, అలాని తమ అధికారాన్ని వ్యతిరేకించే వారితోను యుద్ధాలు చేయవలసి వచ్చింది. ఈ బెంగాల్ పాలకులు కొన్నిసార్లు అవధ్ (Oudh) వరకు దాడులు చేశారు. 1257 లో బెంగాల్ పాలనలో తిరుగుబాటు జరిగింది. నసీరుద్దీన్ పాలన చివరివరకు బెంగాల్ స్వతంత్రంగానే ఉండిపోయింది.

(4)

వాయవ్య ప్రాంతంలో కూడ బాల్బన్ తెలివితేటలు కలిగిన గవర్నర్లను నియమించ వలసి వచ్చింది. ఆ ప్రాంతంలో మంగోలుల దండయాత్రల వల్లను, స్థానిక అధికారుల ప్రతిఘటన వల్లను కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారాన్ని సంతృప్తికరంగా నిలబెట్టలేక పోయారు. 1257లో మంగోలు

(5)

పాలకుడైన హులగు (Hulagu) ఢిల్లీని వశపరచు-కోవడానికి, తెలివితేటలు గల అవధ్ గవర్నర్ సహకారంతో ప్రయత్నించాడు. కాని బాల్బన్ అప్రమత్తతవల్ల హులగు ప్రయత్నం విఫలమైంది. కాని పంజాబు, లాహోరులు మంగోలుల వశమైనవి.

(6) పాలనలు లేదా స్వాతంత్ర్య ప్రస్థానం

అతి అతిగా చేసే రాజద్రోహులను ఎదుర్కొనడం బాల్బన్ కష్టమైన కార్యాలలో ఒకటి. పంజాబులో ముల్తాను పాలన కర్తల ప్రజలను ~~[illegible]~~ ప్రతుల చేశాడు. 1247లో కాలంజర్ లో బుందేల్లు చేసిన తిరుగుబాటును అణచివేశాడు. గ్వాలియర్, రాంథంబోర్ ల మీదికి దండయాత్రలు చేశాడు. మేవాత్ కు చెందిన దుర్భిక్షపు దొంగలను కూడా అణచివేశాడు.

ఈ విధంగా రెండు దశాబ్దాల పాటు ప్రధాని. నిర్భయుడైన ధీరశాలి తన శక్తి సామర్థ్యాలను ప్రదర్శించి, బాల్బన్ ఢిల్లీ సుల్తానత్ రాజ్యాన్ని రక్షించాడు. ఈశ్వరీ ప్రసాద్ పండితుడు చెప్పినట్లు "బాల్బన్ శక్తి, తెలివితేటలు గనుక లేకపోయినట్లయితే, ఢిల్లీ సామ్రాజ్యము అంతరంగిక తిరుగుబాట్లను, బయటి నుంచి వచ్చిన దండయాత్రలను తట్టుకొని నిలబడలేక పోయి ఉండేది."

ప్ర: ఢిల్లీ సుల్తాను గా బాల్బన్ సాధించిన విజయాలేవి?

జ: వ్యా. 12 of chapter III of I B.A. book Vikram Modern Series.

11.5.04

Q: ఢిల్లీ సింహాసనము అధిష్ఠించిన పిదప బాల్బన్ ఎదుర్కొన్న సమస్యలేవి? అతను వాట్ని ఎదుర్కొన్నాడు?

జ: బాల్బన్ సింహాసనమధిష్ఠించిన పిదప రాజకీయ పరంగాను, పరిపాలనా పరంగాను పెక్కు సమస్యలను ఎదుర్కొన్నాడు. ఇల్టుట్మిష్ అనంతరం రాజ్యపాలన చేసిన సుల్తానులు బలహీనులు, అసమర్థులు కావటంతో, సుల్తాను యొక్క ప్రతిష్ఠ బాగా తగ్గిపోయింది. (1) Nobles (సర్దారులు) చేతిలో సుల్తానులు కీలుబొమ్మలైనారు. ప్రజలు సుల్తానును చులకనగా చూడనారంభించారు. ముఖ్యంగా Nobles (సర్దారులు) నలభై మంది "చహల్గానీ" అధికారులు లేదా తురుష్క బంధగాన్, "కింగ్ మేకర్స్" లాగా మారి రాజ్య అధికారాలలో తమ ప్రమేయం తప్పనిసరి అనే భావనలో సుల్తానుని అధికారాలను ప్రశ్నించసాగారు. (2) ప్రాదేశిక గవర్నర్లు కేంద్ర ప్రభుత్వం పట్ల అవిధేయులవటంతో, తమ అధీనంలో ఉన్న ప్రాంతాలలో పరిపాలనను నిరంకుశంగా సాగించడం ప్రారంభించారు. ఇల్టుట్మిష్ మరణాంతరం దేశంపై (3) మంగోలుల దండయాత్రలు అధికమయ్యాయి. రాజపుత్రన, మధ్యభారత ప్రాంతాలలో గల స్వతంత్రులైన (4) హిందూ రాజ్యాలు, ఢిల్లీ సుల్తానత్ సామ్రాజ్యంపై సైనిక వత్తిడిని పెంచాయి. కాగా దోబ్ (Doab) గంగాలోయ ప్రాంతాలలో గల (5) హిందూ ప్రభువులు

(6) ఢిల్లీ సమీప ప్రాంతాలలో "మేవో" లు [illegible]

[illegible] [illegible] భారతంలో [illegible] [illegible] సామ్రాజ్యంలోని
శాంతిభద్రతల సమస్యను ప్రస్తావించారు. రాజ బానిసలు
కూడా (6) ఉండేవి. ఈ రాజ్యంలో వచ్చే ఆదాయంలో
[illegible] సద్వినియోగం అవుతుంది [illegible] ⊛
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
బాల్యంలో పరిస్థితిని [illegible] [illegible] [illegible]
అలాగే [illegible] పరిపాలన కోసం [illegible]
[illegible] పరిస్థితిని కొనసాగించారు.

Q: Estimation of Balban

జ: (1) ఢిల్లీ సుల్తానతేను పరిపాలించిన బానిస వంశపు రాజులలో బాల్బన్ అగ్రగణ్యుడు. లేన-పూల్ అను చరిత్రకారుడు ప్రశంసించినట్లు "బానిసగా, నీళ్ళు మోయువానిగా, వేటగానిగా, సేనాధిపతిగా, రాజనీతిజ్ఞుడుగా, సుల్తానుగా జీవితమును గడిపిన బాల్బన్ ఢిల్లీ రాజులలోని ప్రముఖులలో అత్యంత ఆవశ్యకులను గడించిన వారిలో ఒకడు"

(2) నసీరుద్దీన్ మహమూద్ సుల్తానుగా ఉన్నప్పుడు (ప్రధాన మంత్రి)/ నిజమైన సుల్తానుగా 20 సంవత్సరములు, తాను స్వయంగా సుల్తానుగా మరొక 20 సంవత్సరములు మొత్తం 40 సంవత్సరముల పాటు పాలనా పగ్గములను బాల్బన్ తన చేతిలో ఉంచుకున్నాడు. ఈ దీర్ఘకాలం అంతా కూడా శైశవ దశలో ఉన్న, సామ్రాజ్యంలోని ముస్లిం రాజ్యమును స్థిరత్వమును చేకూర్చుటే అతని ప్రధాన ధ్యేయము. ఈ ఆశయములో అతను విజయమును సాధించినా-డనుటలో ఎట్టి సందేహము లేదు. సామ్రాజ్యము లోపల శాంతి భద్రతలను పెంపొందించి, విదేశీ దాడులలో రక్షణను పటిష్టమైన చర్యలను తీసుకోవడం ద్వారా మంగోలుల బారి నుండి సుల్తానతేను కాపాడినాడు. ~~విదేశములన్న~~

(3) ఇరుగు పొరుగు రాజ్యములను జయించి, ఢిల్లీ

సుల్తనత్ ను ఇంతా పెద్ద సామ్రాజ్యంగా మార్చే ప్రయత్నం చేస్తే సుల్తనత్ సామర్థ్యము దెబ్బ తింటుందని, సామ్రాజ్యం యొక్క పరిమితి లేదనలను, యుద్ధ తంత్రం శక్తి సామర్థ్యాలు ఆ సామ్రాజ్యం వలసి వస్తుందని భావించాడు. ఈ భావన శైశవ దశలో అనేక సమస్యలను ఎదుర్కొనుచున్న ఢిల్లీ సుల్తనత్ వ్యవస్థ సమంజసమైనది. ఇల్లు సామ్రాజ్య విస్తరణ కంటె, రాజ్య సుస్థిరత యే ప్రధాన అంశముగా తలచి ఢిల్లీ సుల్తనత్ కు గొప్ప ఎనలేని సేవ చేసినాడు.

(4) ఇల్ టుట్ మిష్ అనంతరం రాజ్యపాలన చేసిన సుల్తానులు బలహీనులు, అసమర్థులు కావటంతో సుల్తాను యొక్క ప్రతిష్ఠ బాగా దిగజారిపోయింది. టర్కిష్ సర్దారులు మరియు ముఖ్యంగా చహల్గనీ అధికార దాహంతో, ద్రోహ చింతనతో రాజ్యాధికారంలో తమ ప్రమేయం తప్పనిసరి అనే భావనతో సుల్తానుల అవిధేయులుగా ప్రవర్తించినారు. బాల్బన్ చహల్గని ప్రాబల్యము నణచుటకు క్రూర నిశ్చయము పై, చహల్గని సర్దారులు చిన్న నేరములు చేసినా కఠిన శిక్షలు విధించు, కొందరిని జైలులో త్రోసాడు, మరికొందరిని చంపించి వారి అధికారములను బూర్తి పెల్లము చేసినాడు. ఆయన సుల్తాను పదవికి గౌరవాన్ని పెంచి, రాజరిక ప్రాబల్యాన్ని

రాష్ట్ర స్థాయి సంస్థలను ప్రజలలో [illegible] చేసి సమాచార స్థానము కల్పించి, ప్రజలలో [illegible] సుల్తాన్ ప్రతిష్టను ఇనుమడింప చేశాడు.

(5) అతడు సమర్థవంతమైన, కఠినమైన (క్రూరమైన) పరిపాలకుడు. సమర్థవంతమైన ప్రభుత. క్రమబద్ధమైన పాలనా వ్యవస్థను ఏర్పరచి, [illegible] ప్రావిన్సులను, [illegible] రాష్ట్రాలలో శాంతి భద్రతలు నెలకొల్పినాడు. సమర్థవంతమైన గూఢచారి వ్యవస్థను ఏర్పరచి, అధికారులపై నిఘాను ఉంచి, దేశములో తలెత్తిన అంతర్గత తిరుగుబాట్లను, అణచివేసి బాల్బన్ [illegible] అవసరమైన దానికంటే కఠినముగను, క్రూరముగను, [illegible] అనాగరికముగను ఉండెడివాడు. అప్పటి పరిస్థితులలో అటువంటి చర్యలు చేయనిచో రాజ్యము ఛిన్నాభిన్నమయ్యే అవకాశము [illegible] అతని అభిప్రాయము. [illegible] [illegible]

(6) బాల్బన్ సర్దారులందరూ సుల్తాన్ పట్ల అణకువగా ఉండాలని, విధేయతతో మెలగవలెనని కోరుకున్నాడు. ప్రభుత్వ అధికారులు తమ విధినిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించెడివాడు కాదు.

(7) బాబర్ సున్నీ ముస్లిమ్. మతాచారములెన్ని ఖచ్చితంగా పాటించే వ్యక్తి. అయితే ఇతర మత సమూహాలతో సహ జీవనము ఎంతో ప్రోత్సహించేవాడు. వారితో కలిసి భోజనాలు చేయడము, వారితో ముస్లిం చట్టములు గుర్తించి, మతము సుగుణము చర్చిస్తుండేవాడు. అతని సంస్కారమైన హిందూ ప్రజల మతము పట్ల సహనము ప్రదర్శించేవాడు కాదు. అతడు మత మౌఢ్యుడు గలవాడు. అతనికి మానవత్వం జాతి భేదాలు, వర్ణాన్ని, స్థాయి, ఆధ, వర్గ అను భేదములను చూడ అతడు పట్టించుకొనక, కలిసిమెలసి నుండేవాడు.

(8) బాబర్ గొప్ప సాహిత్యకారుడే గాక, అంతకుమించిన సాంస్కృతిక ప్రియుడు. మంగోలుల పాటలు లొట్టుకొనితో మధ్య ఆసియా నుండి వలస వచ్చిన పెక్కుమంది పండితులను, రసజ్ఞులను భారత దేశములకు తీసుకొని పోషించాడు. ఢిల్లీ నగరంలో వారికి ప్రత్యేక కాలనీలను కేటాయించాడు. బాబర్ దర్బారు ఇస్లామిక్ సంస్కృతికి, పాండిత్యానికి కేంద్రంగా భాసిల్లింది. అతడు స్వయంగా కవులను అభిమానించాడు.

(9) అతనికి ఉన్నతమైన జాతి ఔన్నత్యంపై

విశ్వాసము కలదు. అంతేకాక తన పరిపాలనలో
ముస్లిములు కానివారికి భాగం కల్పించటం
ఇష్టం ఉండదు. ఇండియన్ ముస్లిములను
ఉద్యోగాలలో నియమించడానికి ఇష్టపడలేదు.
బ్లూ బ్లడ్ (blue blood) శ్రేష్ఠతలో నమ్మకము
గలిగినవాడు. సామాన్య ప్రజలన్న అతనికి చులకన
భావము. [illegible] ప్రభుత్వ [illegible] వర్గాలలో
ఉద్యోగ [illegible], [illegible] అవకాశాన్ని
వాళ్ళకు [illegible] అయినాడు ⊗ అతడు
ప్రజాస్వామ్య సంస్థలను, నిలబడి లేరు ద్వారా కాని. ప్రజాభి
ప్రాయాలను అర్థం చేసుకొనే శక్తి లేదు.
లేకపోయింది వారి goodwill మనః పూర్వక సహకారము
పొందలేకపోయాడు.
ψ ఏది ఏమైనప్పటికీ, చరిత్రకారులు
"బర్నీ, ఫెరిష్టాలు ఢిల్లీ సుల్తానులలో
ప్రతిభావంతుడైన సుల్తానులు, బాల్బన్ ప్రసిద్ధుడై
బానిస వంశ రాజులలో అగ్రగణ్యుడుగా కీర్తి
పొందెను" అని ప్రశంసించారు. ఢిల్లీని
పాలించిన సుల్తానులలో బాల్బన్ వ్యక్తిత్వం
విలక్షణమైనదీ, ప్రత్యేకంగా పేర్కొనదగినదీ
కూడా.

10

ψ బాల్బన్ చాలా సహజంగా నైతిక వర్తన మైన జీవితాన్ని
గడిపి, తన కుమారులను, సర్దారులను కూడ అట్లే నడువమని
చెప్పేవాడు. అతడు మద్యపానాన్ని [illegible], జూదము ఆడటము
విసర్జించి, [illegible] వాటిని నిషేధించాడు. ⊗⊗

⊗⊗ [illegible] అలంకరించెను.

Chapter - 16

Q: conquests of Alauddin Khalji

జ: చూ. పే-21 of భారత దేశ చరిత్ర - సంస్కృతి
I.B.A. book Chapter 14.

Q: ఢిల్లీ సుల్తానత్ పతనమునకు మొహమ్మద్-బిన్-తుగ్లక్ ఎంతవరకు బాధ్యుడు?

జ:

Q: ఢిల్లీ సుల్తానత్ పతనమునకు ఫిరోజ్-షా-తుగ్లక్ ఎంతవరకు బాధ్యుడు?

జ: vol. 7

12.5.04

Q: Firoz Tughluq's concessions and public works: or (క్రీ.శ 1351 to 1388).
Administrative reforms and public welfare activities.

జ: స్వతహాగా దయార్ద్ర హృదయుడు, ప్రజా సంక్షేమ ప్రియుడు అయిన ఫిరోజ్ షా తుగ్లక్, మహమ్మద్ బిన్ తుగ్లక్ కాలమున నానా బాధలకు గురియైన ప్రజలకు ఉపశమనము కలుగజేయుటకు అనేక ప్రజాహిత చర్యలను, పాలనా సంస్కరణలను ప్రవేశపెట్టెను.

ముఖ్య ప్రజాహిత చర్యలు అనేకం జరుపుటకు ప్రధాన కారణాలు ఫిరోజ్

ప్రధానమైన చర్యలు: ఫిరోజ్ షా తుగ్లక్, మహమ్మద్ బిన్ తుగ్లక్ కాలంలో ప్రజలు తీసుకున్న ఋణాలను రద్దు చేశాడు. ఈ ఋణాలు దాదాపు రెండు కోట్ల టంకాలు. ఖ్వాజా-ఇ-జహాన్ ప్రతిపాదించిన సుల్తాన్ కు మద్దతు తెలిపిన వారికి పై ఎటువంటి చర్య తీసుకొనలేదు. ప్రతిఫలంగా వారికి ముట్టిన సంపద తిరిగి చెల్లించమని అడగలేదు. ఋణాలు తీసుకున్నవారి ఖాతాలను, ఖ్వాజా-ఇ-జహాన్ ప్రతిపాదించిన సుల్తాన్ కు మద్దతు తెలిపిన వారి పత్రాలను రాజదర్బారులో బహిరంగంగా నాశనము చేసెను. ప్రజలు దీని వల్ల ఎంతో సంతోషం చెందిరి.

2. మహమ్మద్-బిన్-తుగ్లక్ నిరంకుశ పాలన వల్ల నష్టపోయిన వారికి అనేక రూపాల్లో నష్టపరిహారం చెల్లించాడు. లేదా నష్ట పరిహారం అందించెను,

UL p. 221

లాను సంతృప్తి చెందాయని వాటిచేత రాయించుకొని, ప్ర-

[illegible] పెట్టాడు. ఈ తర్వాత ఫిరోజ్ ప్రజల విశ్వాసా-

న్ని [illegible].

3. ఫిరోజ్ శిక్షా స్మృతిని (penal codes) సవరించి శిక్షలను సరళీకృతం చేసినాడు. [illegible] కఠినమైన క్రూరమైన శిక్షలను రద్దు చేసి, శిక్షలు మానవత్వంతో [illegible] చేశాడు. [illegible] రద్దు చేశాడు. న్యాయవ్యవస్థను [illegible] చేసి, ప్రజలందరికీ ఉపయోగకరమైన న్యాయము అందేటట్లు చూశాడు.

4. పౌర సేవకుల (civil servants), సైనికుల [illegible] జీతభత్యాలను పెంచాడు.

ఆర్థిక సంస్కరణలు: రాజ్యాన్ని ఆర్థికంగా [illegible] పరిస్థితులు ఉండేటట్లు [illegible] ఆర్థిక [illegible] సంస్కరించాడు. రాజ్యానికి [illegible] ఆదాయము రావాలని, అధిక పన్ను చెల్లించువారలకు భారం [illegible] అనే రెండు ఉద్దేశాలు ఈ సంస్కరణల వెనుక ఉన్నాయి. జనసామాన్యం [illegible] పైపన్ను, [illegible] పన్నులను సహా 23 పన్నులను ఫిరోజ్ రద్దు చేశాడు, ఇస్లామిక్ చట్ట ప్రకారము ఖరజ్, జకాత్, జిజియా, ఖామ్స్ అను

(5)

నాలుగు రకాల పన్నులను మాత్రమే విధించాడు.

ఖరాజ్ అనగా భూమిశిస్తు. ~~ఈ భూ~~ వ్యవసాయానికి

చాలా ఊళ్లలో తగిలేటట్లుగా ఈ భూమిశిస్తు చాలా

తగ్గించబడి (రెండు వేసిన ఉత్పత్తిలో 1/10 వంతు

మాత్రమే విధించబడింది. జకాత్ అంటే ఆస్తిపన్ను.

ఇది 2½ శాతం ఉండేది. దీన్ని ముస్లింల నుంచి మాత్రమే

వసూలు చేసి, మత సంబంధమైన కార్యక్రమాలకు

ఖర్చు చేసేవారు. జిజియా పన్నును ముస్లిమేతరుల

సామాన్యులపై విధించేవారు. (అంతేగాక బ్రాహ్మణుల

పై ఈ జిజియా పన్ను విధించేవారు కాదు కానీ

ఫిరోజ్ ఈ జిజియా పన్నును బ్రాహ్మణుల పైన కూడా

విధించాడు. యుద్ధ సమయంలో దోపిడి చేసిన

సొత్తులో గనీమ అనబడు సుల్తానులు ముఖ్యంగా

అల్లా ఉద్దీన్ ఖిల్జీ సైనికుల నుండి 4/5 వంతును

ఖామ్సు రూపంలో వసూలు చేసేవారు. కానీ ఫిరోజ్

తుగ్లక్ ఇస్లాం మత శాస్త్రాలను ఖచ్చితంగా

పాటిస్తూ (యుద్ధంలో దోచిన సొమ్ములో) తన సైనికులను కేవలం 1/5 వంతు

మాత్రమే రాజ్యానికి 'ఖామ్సు' గా చెల్లించేటట్లు

సంస్కరణ తెచ్చాడు. సైనికులు దీనివల్ల ఎంతో

లబ్ధి పొంది ఉంటారు. (అ)నంతర కాలంలో ఫిరోజ్

సేద్యపు కాలువల పంటలపై పదిశాతం నీటి తీరువా

(షుర్బ్) కింద వసూలు చేశాడు. ఈ కాలువ

సేద్యానికి ప్రభుత్వ కాల్వల నుండి నీటిని తీసుకొనేవారు

ఈనాటి మార్కెట్ ఈ పన్నులు వసూలు చేసేవాడు.
ఈ అధికంగా రైతులకు పన్నుల భారం తగ్గింది.
వ్యాపారులు అసలు పన్ను చెల్లించాల్సిన
అవసరమే లేకుండా పోయింది. ప్రభుత్వానికి
చెల్లించాల్సిన పన్నులకు మించి ప్రజల దగ్గర
నుండి అధికంగా ఏమీ వసూలు చేయరాదని
అధికారులకు ఖచ్చితంగా ఆదేశించడం
జరిగింది. ఈ ఆదేశాలను పాటించని
అధికారులను శిక్షించేవాడు. ఫిరోజ్ షా తుగ్లక్
చేపట్టిన ఈ సంస్కరణల వల్ల ప్రభుత్వ ఆదాయం బాగా
పెరిగింది. ప్రజల ఆర్థిక స్థితి బాగుపడింది.

ఫిరోజ్ షా తుగ్లక్ కాలంలో వ్యవసాయ-
-రంగ ప్రయోజనాలు బాగా పరిరక్షింపబడ్డాయి.
(4, 5 పంటకాలువలు త్రవ్వబడ్డాయి.) ~~[illegible]~~ వల్ల ఈ
కాలువల వల్ల వేలాది నూతన వ్యవసాయ గ్రామాలు
వెలిసి, ఢిల్లీ చుట్టు ప్రక్కల ప్రాంతాలలో చాలా
విస్తృత విస్తీర్ణంలో భూమికి నీటి పారుదల ~~[illegible]~~
వసతి లభించింది. ఈ ప్రాంతాలలో పండ్లతోటలు (6)
విస్తర్ పెరిగింది. బావు సాగునకు మించినటి
సాగర్భక్షము. పాలకులు నీటి పారుదల సౌకర్యాలు
ప్రభుత్వ ఖర్చులతో 150 బావులు త్రవ్వించబడినవి
ఆసిఫ్ (Afif) అనే చరిత్రకారుడు ~~[illegible]~~ పేర్కొన్నాడు.
ఢిల్లీ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వమే నిర్మించబడి

200 పండ్ల తోటలను ఏర్పాటు చేయించాడు. నీటి ~~[illegible]~~ వసతులు బహిరంగ మార్కెట్లో ఉత్పత్తుల అమ్మకానికి ఏర్పాటు చేశాడు. తద్వారా ~~[illegible]~~ ~~ప్రభుత్వానికి~~ ప్రభుత్వ ఖజానాకు చెప్పుకోదగ్గ ఆదాయం వచ్చింది. అంతేకాక ప్రజలతో పాటు పశువులకు కూడా పౌష్టికాహారం లభించేందుకు వీలు కల్పించింది. [సంకటకరమైన పన్నులను రద్దు చేసి, ఆర్థిక ఇబ్బందులను తగ్గించి, ఫిరోజ్ తుగ్లక్ రాజ్యములోపల వర్తక వ్యాపారము విస్తరించి వృద్ధి చెందేందుకు తోడ్పడ్డాడు. ఈ చర్యలన్నీ దేశాన ~~[illegible]~~ [illegible] ~~[illegible]~~ లభించినట్లు. రైతులు ధనవంతులై ప్రజలు సుసంపన్నులై వ్యవసాయోత్పత్తి బాగా పెరిగింది, వర్తక వ్యాపారాలు కొత్త పుంతలు తొక్కాయి. కళలు, కుటీర పరిశ్రమలు ~~[illegible]~~ [illegible], రాజ్యంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరిశాయి.]

సుల్తానత్ పతనం లో ఫిరోజ్ పాత్ర

Red underlines

కానీ ఫిరోజ్ తుగ్లక్ యొక్క వ్యవసాయ విధానము మాత్రము ప్రగతిశీలముగా గాని, శాస్త్రీయ బద్ధంగా గాని లేదు. తెలివైన మంత్రులు, వజీర్లను నియమించుకొనుటకు బదులు, సుల్తాను తన (ప్రశ్న) పనికిరాని బంధువులకు, కాంట్రాక్టర్లకు, మధ్యవర్తులకు అప్పగించాడు. తెలివైన అధికారులకు శిస్తు చెల్లించే అవసరము లేని భూములను కేటాయించి ~~[illegible]~~ బాగా [illegible] చేశారు.

(1)

ఎలాగ

ఫ్యూడల్ వ్యవస్థ బాధ్యతారీ వ్యవస్థను
లేదా ప్రవేశపెట్టినాడు. రాజ్యం మొత్తాన్ని
ఫీఫ్స్ (fiefs) గాను, ఫీఫ్స్ జిల్లాలు గాను
విభజింపబడినవి. ఈ ~~జిల్లాలు~~ భూభాగాలను
ప్రాంతీయ, స్థానిక ప్రభుత్వ అధికారులైన
వారిచే లేదా స్వంత ఇష్టము కలవారిచే నిర్వహింప
బడెను. ~~ఈ~~ ఈ భూములు గ్రాంటుగానే కాక,
సర్దారులు, ఉన్నతాధికారులు భారీ మొత్తాలలో
అలవెన్సులు కూడా పొందేవారు. దీనితో వారు
పెద్ద మొత్తంలో సంపదను కూడబెట్టుకుని
ప్రాబల్యం పొందినారు. సర్దారులు (nobles) లేదా
జాగీర్దారులలో అంతర్గత పాలనా వ్యవహారాలపై
చెప్పుకోదగిన స్థాయిలో అధికారం చెలాయించేవారు.
ఇది రాజ్యం మొత్తం మీద పరిపాలనలో ఉండవలసిన
ఏకరూపత లేక, కేంద్ర ప్రభుత్వ సమగ్రతను
సమైక్యతను గాఢంగా దెబ్బ తీసినది. దీనివల్లనే
అధికారులకు కూడా భూమి కేటాయింపులు (ఇక్తాలు)
(iqtak) చేయబడినవి. ~~ఇది తిరుగుబాటు ధోరణి చేయు చేసింది.~~
ఇది భూస్వాములలో సైన్యం విధులకు, సామ్రాజ్యానికి
తిరుగుబాటు ధోరణి చేయు చేసింది. ~~[illegible]~~ వారి
నిర్వహణలో లేనివారిని వేరుచేసి సైనికులు, రైతులు
అనేకమంది రైతులు బానిసలుగా, వ్యక్తిగతంగా రైతులనేవారు

రైతుల నుండి పన్ను వసూలు

చేసే వారికి ~~[illegible]~~ లేదా భూమి కేటాయింపులను 15.5.01

ద సాధ్యమైన (3) ప్రతిఫలం చేసే ~~[illegible]~~ వారు. ఈ

విధానం వల్ల పైనిధులు అధికారికంగా ~~[illegible]~~

ప్రకటించిన ~~[illegible]~~ ఆదాయాలు రాక నష్టపోయేవారు ~~[illegible]~~,

వారు. రాజ్యము సమీపవర్తుల్ని సాధ్యమైంది.

~~[illegible]~~ చివరికి భూమి పొందిన వారు చేసేవారు కాదు

మోసాలు, కాంట్రాక్టర్లు, మధ్యవర్తులు లాభ

ప్రాబల్యమును, ~~[illegible]~~ అధిక పన్నుల రూపంలో పొందు

తున్నారు. ఈ విధంగా తీర్మానించాలంటే

ఫిరోజ్ చేసిన వ్యవసాయ సంస్కరణలు ~~[illegible]~~

~~[illegible]~~ రైతులకు, సామ్రాజ్య ఆర్థిక వ్యవస్థకు

మంచి కంటే ~~[illegible]~~ చెడే ఎక్కువ చేసినవి.

* ఫిరోజ్ చాలా కాలువలు త్రవ్వించాడు, పాత చెరువులు బాగు చేయించాడు... బావులు త్రవ్వించాడు... సేద్యపు నీటి కోసం + మంచినీటి కోసం, తాగునీరు కోసం. హౌజ్ ఇ ఇలాహి / అల్లా-ఖి. సరస్సు, హౌజ్ ఇ షమ్స్ / ఇల్టుట్మిష్ సరస్సులు బాగా లోతు చేయబడి వాడుకలోనికి తేబడ్డాయి.

* ఫిరోజ్ "దివాన్-ఇ-ఇస్తిహాక్" అనే (Ishtihaq) ధార్మిక బ్యూరో ను ఏర్పరిచాడు. విధవలు, అనాథలు, పేదలు దిక్కులేని వారిని రక్షించడం దీని విధి.

15.5.04 <u>ప్రజాహిత పనులు</u>: ~~సుల్తాన్ ఫిరోజ్ తుగ్లక్, గొప్ప పరోపకారబుద్ధిగలవాడు. తన ప్రజల యోగక్షేమం కొరకు కష్టపడేవాడు. అతను మత దురభిమానంతో తన శాస్త్రం మత స్థలాల ప్రజలకోసం చేసిన ప్రజాహిత పనులు కొన్నిసార్లు చెప్పినా అతడు చేపట్టిన బాలం ప్రజాహిత కార్యాలు, అందరి ప్రజలకు (ముఖ్యంగా ముస్లింలకు) మేలుచేకూర్చినవి.~~

ఫిరోజ్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాడు. పేదవారికి, అనాథలకు సహాయం చేయడానికి "దివాన్-ఇ-ఖైరాత్" అనే ఒక దాన ధర్మాల శాఖను ఏర్పాటు నెలకొల్పాడు. పేద ముస్లిం బాలికల వివాహానికి ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాట్లు చేయడం దీని విధులలో ఒకటి. యోగ్యులైనవారికి ప్రతి సంవత్సరం 36 లక్షల టంకాలను సుల్తాను సహాయం చేసేవాడని షమ్స్-ఇ-సిరాజ్ అఫీఫ్ అభిప్రాయపడ్డాడు. పేద ప్రజలు, నిరుద్యోగులు తల్లిదండ్రులు అనేక ప్రాంతాలనుండి రాజధానికి వచ్చి, ఈ శాఖలో తమ కుమార్తెల పేర్లను నమోదు చేయించి, వారి వివాహాలకు ఆర్థిక సహాయం పొందేవారు.

ఫిరోజ్ వృద్ధాప్య పింఛన్లు క్రొత్త పద్ధతులని ప్రవేశపెట్టాడు. నిరుద్యోగులకు ఉపాధి చూపించేందుకు ఎంప్లాయ్‌మెంట్ బ్యూరోను

ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగం
కావలసిన వారికి, ఈ సంస్థ సహాయపడేవుండేది Neg
దీని బాధ్యత ఢిల్లీ కొత్వాల్‌కు అప్పగించడం
జరిగింది. ఇలాగే న్యాయస్థానాలను వెదకి సుల్తాన్
దగ్గర ప్రవేశపెట్టారు. వారి వారసత్వపు హక్కుల,
ఆస్తులను, అభిరుచులను బట్టి వారికి ధనసహాయంగా
సుల్తాన్ ఉద్యోగాలిచ్చేవారు. Negative అయితే పదవులు
ఇవ్వడంలో, వారి అవసరం తెలుసుకోకుండానే,
అడిగినదే తడవుగా, ఔదార్యంతో న్యాయస్థానాల
ఉద్యోగాలిచ్చేవారు. ఈ విధానం వల్ల పదవులు
ఇవ్వడంలో సామంజస్యం లోపించేది

సహజంగా దీనజనుల పట్ల, ఆర్తుల పట్ల
ధర్మబుద్ధి కలిగిన ఫిరోజ్ మతపరంగా
పవిత్రమైనవారిని, ఫకీరులను (8) గౌరవించి, వారికి
కావలసిన అన్ని సదుపాయాలను సమకూర్చే
వారు. సూఫీ సన్యాసుల సమాధులను బాగు
చేయించారు. మఠాల (Khanqahs) నిర్వహణకు
భూములను మంజూరుచేసి ఆ మఠాలను వారికి
ఏర్పాటు చేసినారు.

అయితే ఫిరోజ్ అనవసరంగా ఖైదీలను (9)
చూసి, షియా, ముల్లాల అధికారాలను హింసించే
హింసించే పద్ధతి ప్రవేశపెట్టారు. ఉన్నతస్థాయి

Negativeగా వాగల అధికారి ఉద్యోగాలను కార్యాలయానికి!!!
వారికి పార్శ్వ పద్ధతిని ప్రవేశపెట్టారు.
పేదవారికి ఉచితంగా ఆహారం అందించేందుకు
(10)
ధార్మిక వంటశాలలను ఏర్పాటుచేశారు. యాత్రికుల సౌకర్యార్థం సుమారు 200 సరాయిలను (ధర్మ సత్రములను) కట్టించారు. ఈ ~~సరాయిలు~~ సరాయిలు వర్తకులకు, ప్రయాణీకులకు కూడా ఉపయోగపడేవి. ప్రయాణీకులు ఎవరైనా మార్గమధ్యంలో మరణిస్తే, ఆ ప్రాంత సర్దారు, ముకద్దములు, ఖాజీని సంప్రదించిన తరువాత ఆ శవాన్ని ఖననం చేసేవారు. ~~ప్రముఖులైన~~, ప్రముఖమైన రాజుల ~~సమాధులు~~, ప్రఖ్యాతిగాంచిన సాధువుల సమాధులు ~~[illegible]~~ చూసేందుకు వచ్చే ~~[illegible]~~ యాత్రికుల సౌకర్యార్థం విశ్రాంతి గదులను నిర్మించారు. అనారోగ్యం చేసిన వారికి, నగర ప్రజలకు, యాత్రికుల కోసం సుల్తాన ఢిల్లీలో దారు-ఉష్-షిఫా (daru-sh-shifa) అను పేరు ~~[illegible]~~ అద్భుతమైన ఉచిత వైద్యశాలలను స్థాపించారు. సమర్థమైన వైద్య బృందాన్ని నియమించి ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందుబాటులోనికి తెచ్చారు. రోగులకు ఔషధాలే కాక ఆహారం కూడా ఉచితంగా సరఫరా చేయటం జరిగింది. ఇటువంటివే నాలుగు వైద్యాలయాలను పట్టణాలలో నెలకొల్పడం జరిగింది. ప్రాదేశిక అధికార్ల

కూడా వారి ప్రాబల్య ప్రాంతాలలో, సుల్తానులనే ధార్మిక సంస్థలు, ఉచిత వైద్యశాలలు ఏర్పాటు చేయాలని, ఫిరోజ్ ఆశించేవాడు.

ఉద్యాన ప్రియుడైన ఫిరోజ్ కాలువలు త్రవ్వించి, పాత చెరువులను బాగుచేయించి, బావులను త్రవ్వించి పంటపొలాలకు నీళ్ళు, త్రాగటానికి (11) బావులు ఉపయోగపడటానికి నీటి సదుపాయాన్ని కల్పించాడు. ఢిల్లీలో అల్లా ఉద్దీన్ ఖిల్జీ పేరుమీదగల పెద్ద చెరువు మట్టి పూడుకుపోయి నిరుపయోగంగా మారగా ప్రజలు ఆక్రమించి దానిలో వ్యవసాయం చేయటం ప్రారంభించారు. వారు బావులు త్రవ్వి, ఆ నీటిని ఉపయోగించుకొంటూ ఉండేవారు. ఆ చెరువును ఫిరోజ్ శుభ్రం చేయించి నీరు నిండా ఉండేటట్లు చూశాడు. ఢిల్లీ ఇల్‌టుట్‌మిష్ పేరుమీదగల హౌజ్ చెరువుకు నీరు వచ్చే మార్గాలను కొందరు స్వార్థపరులు మూసివేయగా, ఫిరోజ్ వారిని శిక్షించి, ఆ చెరువుకు నీరు చేరు మార్గాలు తెరిపించి జలకళను చేకూర్చాడు.

ఫిరోజ్ తుగ్లక్ ఇస్లామిక్ శైలిలో అందమైన భవన నిర్మాణాలకు అనేకమంది వాస్తుశిల్పులను నియమించాడు. మాలిక్ ఘాజీ షహనా అనే వాస్తు శిల్పి.

[illegible]

ఇతనికి ఖ్వాజా హక్ సహాయపడ్డాడు. [సుల్తాన్ ఫిరోజాబాద్, ఫతేహాబాద్, హిస్సార్, జౌనపూర్ (Jaunpur) ఫిరోజ్‌పూర్ పట్టణాలను నిర్మించాడు. (12) ఫిరోజ్ నాలుగు మసీదులను, 30 భవనాలను, 200 సత్రములను, 5 జలాశయాలను, 4 వైద్యశాలలను, 100 సమాధులు, 10 స్నానశాలలు, 10 స్తంభాలు, 100 వంతెనల నిర్మాణం చేశాడు.] ψ అశోక్, శాసనాలుగల ఏకశిలా స్తంభాలను ఢిల్లీకి తరలించి వాటిని తన కోటలో అందంగా ప్రతిష్ఠించెను. ఇతడు కుతుబ్ మినార్‌ను కూడా మరమ్మత్తు చేయించినట్లు తెలుస్తోంది.

రాజ వంశీయులు, ప్రజలు నిత్యజీవితంలో వాడే వస్తువులు, విలాస వస్తువులను ఉత్పత్తి చేయుటకు ఫిరోజ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుపబడే 36 కార్ఖానాలను (ఫ్యాక్టరీలను) ఏర్పాటు చేశాడు. దివాన్ ఖానా అని పిలువబడే దివాన్-ఇ-వజారత్ యొక్క ప్రత్యేక శాఖ ఈ ఫ్యాక్టరీల నిర్వహణను చూసేది. (13) [బానిసలకు] సాంకేతిక శిక్షణ ఇప్పించి వారిని శ్రామికులుగా ఫ్యాక్టరీలలో వినియోగించి వాణిజ్య సంబంధంలో ఉపయుక్తమైన భాగస్వాములుగా చేశాడు.]

(14) [ఫిరోజ్ వ్యవసాయాభివృద్ధికి, సాగునీటి సౌకర్యాలను ఎంతో ఉత్సాహంతో పాటుపడ్డాడు. పంటలను,

⊛ వంశపారంపర్యంగా [illegible] ఉద్యోగాలు ఇచ్చాడు.

ψ మౌర్య చక్రవర్తి అశోకుని [illegible] స్తంభాలు [illegible]

రచయితలను ఆదరించారు. మౌల్వీలు (maulvis), ఉలేమాలు (Ulemas) ప్రభుత్వ సహాయాన్ని భారీగా పొందేవారు. వీరు పల్లె పట్టణాల్లో ప్రాథమిక పెద్ద పాఠశాలలను (maktabs), కళాశాలలను (madrasas) స్థాపించారు. సామ్రాజ్య ప్రధాన మసీదుకు అనుబంధంగా రెక్కను లేక ఎలిమెంటరీ స్కూల్సును స్థాపించి, ఈ విద్యాసంస్థలన్నిటికి భూరి విరాళాలను ప్రభుత్వ ఖజానా నుండి ఇచ్చేవాడు. రాజధాని యైన ఢిల్లీలో సుల్తాన్ సంస్థాపిన ఇల్తుట్మిష్ పేరు మీద గల కాలేజ మూతబడి, శిథిలావస్థలో ఉండగా, ఫిరోజ్ దానిని పునరుద్ధరించి, దానికి ఉన్నత విద్యను నిలయంగా తీర్చిదిద్దాడు. ఫిరోజాబాద్ వద్ద ఏర్పాటుచేయబడ్డ ఫిరోజ్ షాహీ కళాశాల నూతనంగా స్థాపించబడ్డదైనా ప్రఖ్యాతమైన విశ్వవిద్యాలయాలుగా వర్ధిల్లి, సమకాలీన కళాశాల-లన్నింటిలోను అత్యుత్తమమైన విద్యాసంస్థగా (విద్యా ప్రమాణాల దృష్ట్యా) పేరుగడించింది. ఎక్కువ విద్యా సంస్థలు ఇస్లాం విద్యను బోధించేవి. సుప్రసిద్ధ ఉపాధ్యాయులను కళాశాలలో నియమించారు. సుల్తానే కవి పండిత పోషకులు. అలాగే

స్వయంగా గొప్ప పండితుడు. అతడు తన స్వీయచరిత్రను "ఫుతూహాత్-ఇ-ఫిరోజ్‌షాహి" అనే పేర రాశాడు. ఇతని ఆస్థానంలో జియా ఉద్దీన బరనీ, షామ్స్-ఇ-సిరాజ్ "అఫీఫ్" అనే సుప్రసిద్ధ చరిత్రకారులు ఉన్నారు. బరనీ 'తారీఖ్-ఇ-ఫిరోజ్‌షాహి' 'ఫత్వా-ఇ-జహాందారీ' అనే గ్రంథాలను రాశాడు. సుప్రసిద్ధ వేదాంతి జలాల్ ఉద్దీనరూమి ఇతని ఆస్థానం అలంకరించాడు. ఫిరోజ్ కొన్ని సంస్కృత గ్రంథాలను ముఖ్యంగా మతపరమైన వేదాలను, జ్యోతిష శాస్త్రము లకు సంబంధించిన వాటిని పారశీ భాషలోనికి అనువదింప జేశాడు. నాగరకోట్ ను జయించిన తరువాత లభించిన సంస్కృత గ్రంథాలలో పారశీ లోనికి అనువదించ-బడిన ఒక దాని పేరు "దలాయిల్-ఇ-ఫిరోజ్‌షాహి".

నాణెముల (16) ముద్రణలో ఫిరోజ్‌షా పెక్కు సంస్కరణలను ప్రవేశ పెట్టాడు. నాణెముల ముద్రణ టెక్నిక్‌ను మెరుగు పరచి ~~ప్రమాణమైన~~ ~~నాణె~~ పెక్కు రకముల ప్రమాణమైన గల నాణెములను (standard coins) ముద్రించాడు. బంగారు, వెండి లోహాలతో పాటు జిట్టల్ (jittal) ను 48 రెట్లు, 25 రెట్లు, 24 రెట్లు, 12 రెట్లు, 10 రెట్లు, 8 రెట్లు, 6 రెట్లు విలువగల ~~అ~~ అందమైన నాణెములను ముద్రించాడు. ఈ నాణెలు వెండితో పాటు-ఇతర

లోహాల మిశ్రమం లో తయారు చేయబడేవి.
సుల్తాన ఫిరోజ్ జిట్టల్ ~~అ~~ విలువలో నగదు, 1/4 వంతు Negat
విలువగల నాణెములను విరివిగా ముద్రించాడు.
జిట్టల్ లో సగము అధా (adha) గాను, 1/4 వంతు
విలువగల నాణెమును (bikh) బిఖ్ అని పిలిచేవారు.
వీటిని రాగి, వెండి లోహాలతో తయారు చేసేవారు.
(~~ప్రజలు వీటిని ఎంతో~~ ఇవి జనబాహుళ్యస్థాయిలో
వర్తక వ్యాపార లావాదేవీలు నిర్వహణకు ఎంతో అనువుగా
ఉండేవి. ప్రజలు తమ నిత్యజీవితంలో వాడే
చిల్లర ~~నాణెములు~~ కరెన్సీ 'టోకెన్ కారెక్టర్' (token
character) కలిగినది. అయినా ప్రజల విశ్వాసం
చూరగొన్నది. ఆ విధంగా ఫిరోజ్ విషయంలో
నాణెములు ముద్రణకు రాజ్యమునకు ~~ఒక పెద్ద~~
ఆదాయము వచ్చే ఒక మార్గంగా (source) ఉపయోగపడెను.

బానిస వ్యవస్థ: ఫిరోజ్ కు బానిసలన్న అభిమానము
ఎక్కువ. అందువల్ల ఆయన తన పాలనాయంత్రాంగంలో
వారికి అనేక ఉద్యోగములను, ఉన్నత పదవులను ఇచ్చి
వారి అభిమానమును పొందుటకు ప్రయత్నించెను.
బానిసల (17) సంక్షేమమునకై ప్రత్యేక బానిసశాఖను ఏర్పాటు
చేసెను. నాడు ఢిల్లీ సుల్తనత్ లో రమారమి 1,80,000
బానిసలుగలరు. అందు 40,000 మంది రాజప్రాసాదము
నందే ఉండేవారు. బానిసల కొరకు ఫిరోజ్ చేసిన
ఈ చర్యలవల్ల ప్రభుత్వమునకు అధిక ధనవ్యయమయ్యెను,
కొందరు బానిసలు అవిధేయులై సుల్తానకు, ఢిల్లీ

Indian History upto 1526 A.D. by

Negative సామ్రాజ్యాన్ని ప్రమాదభరితంగా తయారైంది.

ఫిరోజ్ పాలనావ్యవస్థ క్షీణతకు మరొక కారణమైనది బానిస వ్యవస్థను పోషించటం.

ఫిరోజ్ తుగ్లక్ మూల్యాంకనము:

యూ.పి. 328-I ఆ.ఎ. చరిత్ర 1526 వరకు సి.టి.ఓ.

Estimate of Firoz Shah Tughaq

సమకాలీన భారతీయ చరిత్రకారులు ఫిరోజ్ తుగ్లక్‌ను ఏకగ్రీవంగా ప్రస్తుతించారు. నాసిరుద్దీన్ మహమూద్ కాలం నుండి ఏ రాజు కూడా, న్యాయం, మర్యాద, దైవభక్తి తదితర సద్గుణాలు గల ఫిరోజ్ వంటివారు లేరని వారి అభిప్రాయం. "భారతదేశంలో అక్బరు కంటే ముందు, విశేష వైభవోపేతమైన ముస్లిం పరిపాలన ఫిరోజ్ కాలంలో ఆరంభమైంది" అని సర్ ఉల్సీ హేగ్ పేర్కొన్నారు. ఎల్ఫిన్‌స్టన్, ఇలియట్ చరిత్రకారులు ఫిరోజ్‌ను అక్బరుతో పోల్చారు. కాని ఈ పోలిక సమంజసమైనది కాదని విన్సెంట్ స్మిత్ అభిప్రాయం. "గొప్ప హృదయంగల, విశాల దృక్పథం గల అక్బర్ లో పదవ వంతుకు కూడా ఫిరోజ్ సరికాడని ఈశ్వరీ ప్రసాద్ అభిప్రాయపడ్డారు.

Indian History upto 1526 A.D. by Lunna Malla Rao. P- 407.

ఫిరోజ్ ప్రేమ, కరుణ వంటి అద్భుతమైన గుణాలు కలవాడు. ఘనతలో ఎట్టి అవమానములకు లోనుకాలేదు. అతని పాలనలో దేశంలో కరువు కాటకాలు లేకుండా శాంతి సౌభాగ్యాలు వెల్లివిరిశాయి. అతని ఆర్థిక సంస్కరణలు, ఇతర పనుల వల్ల మెరుగైన పాలన

వ్యవసాయం అభివృద్ధి చెందింది అత్యధిక జనాభాకు
సుఖ సంతోషాలు చవిచూసింది. వర్తక, వ్యాపారాలు
కూడా అభివృద్ధి చెందింది చేతివృత్తుల వారు
కూడ బాగా కాలం వెళ్ళబుచ్చారు. అలాగే
దానధర్మాలు కాక, ఎండోమెంట్ ల్యాండ్స్,
ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచిన ఆసుపత్రులు, కాలేజీలు
విశ్వవిద్యాలయాలు వంటి విద్యాసంస్థలు, కవి,
పండితుల పోషణ, ప్రభుత్వ ఉద్యోగుల పట్ల
చూపిన ఆదరణ మొదలైనవి పరిపాలనలో
మానవత్వపు కోణాన్ని ఆవిష్కరించాయి.
సుల్తాను ప్రజా సంక్షేమానికి తృప్తి అనే భావనను
కల్పించారు. "చాలా చూసి, అనుభవించే
లౌకిక పరమైన అభివృద్ధిని బట్టి సామాన్య జన
బాహుళ్యం ఒక రాజును అంచనా వేస్తారని" అని
మోరేలాండు సరైన అభిప్రాయం వెలిబుచ్చారు.
ఆర్.పి. త్రిపాఠినే సమకాలీన, ఆధునిక చరిత్రకారులు
కూడ ఫిరోజ్ ను ప్రశంసించటంలో అత్యుత్సాహం
ప్రదర్శించిన దేమీ లేదు. ఫిరోజ్ ముస్లిములకు
చేసిన మంచి పనులు, మరి యితర ముస్లిం పాలకులు
చేయలేక పోయారు. అందుచేత కొంత మంది
సమకాలీన ముస్లిం చరిత్రకారులు ఫిరోజ్ ను ఆదర్శవంతమైన
ముస్లిం రాజుగా అభివర్ణించారు. [illegible]

మరణం తర్వాత క్లిష్టకాలంలోనే దేశంలో శాంతిని 119
నెలకొల్పాడు. ప్రజల హృదయాలను చూరగొన్నాడు.
ఫిరోజ్ ఢిల్లీ సింహాసనము నధిష్టించినప్పుడు
హిందూదేశము తీవ్ర జ్వరము నుండి కోలుకొనిన
రోగివలె కోలుకొనెనని, మహమ్మద్ అనంతరము
సద్దుమణిగిన అలలవలె కష్టములన్నియు
సద్దుమణిగినవని పెక్కుమంది చరిత్రకారుల
అభిప్రాయం. ఫిరోజ్ కరుణార్ద్ర హృదయుడు.
దైవభక్తి పరాయణుడు, వినమ్రుడు. ప్రజాహిత
తత్పరుడు. ప్రజాక్షేమమే తన ధ్యేయంగానెంచి
పాలించిన వాడు. కనుకనే ప్రజలకు ఫిరోజ్‌అన్న
అత్యంత అభిమానము, ప్రేమ. అందుచేతనే ఏ
ముస్లిం చక్రవర్తి కూడా ఫిరోజ్‌వలె ప్రేమించి
పూజింపబడలేదు. కాని చూడబడలేదు. ఫిరోజ్
చేసిన సంస్కరణలలో ఉదారబుద్ధి, మానవత్వం
ప్రతిఫలిస్తాయి.

ఫిరోజ్ సారస్వతాభిమాని. కవి. పండితపోషకుడు.
ఇతని ఆస్థానములో జియా ఉద్దీన్ బరానీ, షామ్స్-ఇ-
సిరాజ్ అఫీఫ్ అనే ప్రఖ్యాత ప్రముఖ చరిత్రకారులుండిరి.
ఫిరోజ్ విద్యాభివృద్ధికై అనేక పాఠశాలలు, కళాశాలలు
స్థాపించెను. సంస్కృతమునందు గల కొన్ని గ్రంథములను
పారశీ భాషలోనికి తర్జుమా చేయించెను. తాను
విద్యావంతుడే కాక స్వయంగా పండితుడు. అతడు
తన స్వీయ చరిత్రను "ఫతూహత్-ఇ-ఫిరోజ్ షాహి"

అనే పేర వచ్చింది.

ఇతడు గొప్ప విజయాలు వల్లనే, ఎన్నో మంచి పనులు చేసినను అతని వ్యక్తిత్వములో గల లోపములు మనకు స్పష్టముగా తెలియచేయుచున్నవి. అతడు చాందసవాది. యుద్ధప్రియుడు. అతడు గొప్ప యోధుడుగాను, రాజనీతిజ్ఞుడు కాని కాడు. అతడు చేసిన దండయాత్రల వల్ల అతని ప్రతిష్ఠ పెరగలేదు. సామ్రాజ్యానికి ఒనగూడిన లాభం కూడా ఏమీలేదు.

ఫిరోజ్ తుగ్లక్ మతవిధానము

యుద్ధాలందు సైనికులు తప్పులేకి ఒక్కొక్కరిని అర్థసత్యంగా పరిపాలించాడు. అతడు సనాతన సున్నీ మతస్తుడు. హిందువులనే కాక, షియా ముస్లింలను, సూఫీ మతస్తులను హింసించెను. హిందువులపై జిజియా పన్ను విధించి, వారి పవిత్ర సుప్రసిద్ధ దేవాలయాలైన జ్వాలాముఖి, జగన్నాథ ఆలయములను ధ్వంసం చేసెను. హిందువులను మహమ్మదీయులుగా మార్చుటకు వారికి ధనాన్ని, ఉద్యోగాలను చూపెను. ముస్లిం మతము స్వీకరించిన వారికి ఉద్యోగములు నొసగెను. దండయాత్రల సమయంలో అనేకమంది హిందువులను హింసించి, చంపెను. ఈ చర్యలవలన హిందువులు అతనిపై వైమనస్యమును పెంచుకొనిరి. ఉలేమాల చేతిలో కీలుబొమ్మ వలె, ఇస్లాం సిద్ధాంతములను పాటించలేదు

ప్రవేశపెట్టి పాలించాడు. ఆ దేశాల ప్రభావం ఫిరోజ్ తరువాత వచ్చిన వారికి చాలా నష్టం కలిగింది. ప్రత్యేకం ఇక్తా పాలనా విధానం వలన సామ్రాజ్యం దెబ్బతిని సామ్రాజ్యం బలహీన పడింది. కాని దూరదృష్టి లేని ఇక్తా విధానాన్ని ప్రవేశపెట్టడం వలన కేంద్ర విచ్ఛిన్నమైనది (4) అలాని కైవర్యం, పరిపాలనా సామర్థ్యాన్ని దెబ్బతీసింది. అలాగే దూరదృష్టి లేనందున ప్రవేశపెట్టిన జాగీర్దారీ విధానం (5) సైన్యంలో క్రమశిక్షణను దెబ్బతీసి, ఆ సైన్యం బలహీనమైపోయింది. కొన్ని సైన్య అధికార వార్షములను వంశపారంపర్యం (6) చేయుటం వలన సైన్యం సామర్థ్యాన్ని బాగా దెబ్బతీసింది. అప్రయోజనమైన సైనిక నిర్వహణ (7), బానిస వ్యవస్థ (8) సామ్రాజ్యానికి మేలుకంటె కీడే ఎక్కువ చేశాయి. సుల్తాన్ చాలా మంది బానిసలను పోషించుటవలన, అనవసర ఆర్థిక వ్యయం సంగతి అలా ఉంచితే, వారి పరిపాలనలో జోక్యం చేసుకొని తుగ్లక్ సామ్రాజ్య పతనానికి పాక్షికంగా కారకులయ్యారు. వీటికి తోడు అలాగే ప్రవేశపెట్టిన ప్రజా హిత సంస్కరణలు పెనుభారాలను కలిగించి. ఈ కారణములవలన ఫిరోజ్ ప్రజలకు కొంత మేలు చేసినను, తుగ్లక్ సామ్రాజ్య విచ్ఛిన్నమునకు ఢిల్లీ సుల్తానత్ విచ్ఛిన్నమునకు కూడ దోహదకారి అయ్యాడు. తిరుగుబాటు అణచివేయుటలో అసమర్థుడు "ఫిరోజ్ తుగ్లక్ ఏ సంస్కరణలైతే (పరిపాలన) అతనికి మంచి పేరును తెచ్చి పెట్టాయో, అవే ఢిల్లీ సుల్తానత్ బలహీన పడుటకు కారణ భూతములు అయినాయి"

17.5.04 Q: Decline of the Delhi Sultanate.

జ: క్రీ.శ. 1206లో కుతుబుద్దీన్ ఐబక్ చే స్థాపించబడిన ఢిల్లీ సుల్తానత్, మహమ్మద్ బిన్ తుగ్లక్ పాలనా కాలమునాటికి మహోన్నత స్థాయికి చేరుకొని. ఆసేతు హిమాచలము వరకు (ఒరిస్సా, అస్సామ్, నేపాల్ & కాశ్మీర్ లు తప్ప) వ్యాపించినది. ఈ పెరుగుదల అభివృద్ధి, 14వ శతాబ్దము, మధ్య దశకంలో ఆగిపోయినది. 1335-36 లో మలబార్ గవర్నరు తిరుగుబాటుని అణచుటలో సుల్తాన్ విఫలమవటంతో (1) ఢిల్లీ సుల్తానత్ సుస్థిరతకు మొదటి పగులు (crack) ఏర్పడింది. సువిశాలమైన భారత సామ్రాజ్యములో పెద్ద ప్రాంతాల్లో తిరుగుబాట్లు తలెత్తడానికి ఇది సంకేతం ఇచ్చినట్లయింది. ఢిల్లీ సుల్తానత్ మనుగడకు విదేశీయుల దండయాత్రలు, ప్రాదేశిక పాలకుల ప్రతిఘటనలు, అణచివేయబడని లేదా పాక్షికంగా మాత్రమే అణచబడిన హిందూ ప్రభువుల నుండి మరల (2) దాడుల ముప్పు ఉండేది. బాల్బన్, అల్లాఉద్దీన్ ఖిల్జీ సమర్థవంతమైన పద్ధతిలో పరిపాలించి ఈ మరల ప్రమాదాల నుంచి ఢిల్లీ సుల్తానత్ ను కాపాడారు.

ఢిల్లీ సుల్తానత్ పతనాన్ని మహమ్మద్ బిన్ తుగ్లక్, ఫిరోజ్ తుగ్లక్ లు చెప్పుకోదగినంత

123

మేలన ~~బాధ్యతలు~~ బాధ్యతలు. [మహమ్మద్ బిన్ తుగ్లక్
సంస్కరణలు అనగా గంగా-యమునా అంతర్వేదిలో
శిస్తును పెంచుట, రాజధాని దౌలతాబాదుకు
మార్చుట, రాగి నాణెములు ముద్రించుట, ఖోరసాన్,
ఖారజాల్ దండయాత్రలు మొదలైన అనాలోచిత
హాస్యాస్పద చర్యల వలన ఖజానా ఖాళీ ~~[illegible]~~
అగుటయే కాక ప్రజలలో అసంతృప్తి, నిరాశ కలుగుటయే
కాక, సుల్తాన్ యెడల తీవ్ర నిరసన భావము ఏర్పడెను.
ఫలితముగా దేశవ్యాప్తముగా 22 తిరుగుబాట్లు తలెత్తినవి.]
మహమ్మద్ బిన్ తుగ్లక్ ఈ తిరుగుబాట్లను
అణచుటలో తన జీవితమంతయు గడిపి విఫలుడయ్యెను.
ఆయన మాటలలోనే చెప్పవలెనన్న " నా రాజ్యము
రోగ పీడితమైనది. దీనికి ఏ చికిత్స చేసినా బాగుపడదు.
వైద్యుడు తలనొప్పిని పోగొట్టిన జ్వరము వచ్చును
జ్వరమును పోగొట్టిన మరొకటి సంభవించును.
అటులనే నా రాజ్యమున తిరుగుబాట్లు సంభవించెను.
దానిని ఒక చోట అణచిన మరొకచోట ప్రజ్వరిల్లినవి".
[ఫలితముగా ఆర్యావర్తనమున బెంగాల్, సింధు,
బీహార్, మాల్వా, గుజరాతులు స్వతంత్ర రాజ్యములైనవి.
దక్షిణాపథమున బహమనీ, విజయనగర రాజ్యములు
వెలసినవి. ఇట్లు మహమ్మద్ బిన్ తుగ్లక్
బ్రతికియుండగనే ఢిల్లీ సుల్తానత్ పతనము ప్రారంభమయ్యెను
" మహమ్మద్ బిన్ తుగ్లక్ అనుసరించిన

పొరపాటు, దోపిడి, క్రూర విధానమే సుల్తానత్
పతనమునకు ముఖ్య కారణమని" ఆచార్య
సథియనాథయ్యర్ పండితుని అభిప్రాయము.

వేగముగా విజృంభించిన మహమ్మదు, ఉలుగ్ఖానుల
విశాలమైన సామ్రాజ్యము ఫిరోజ్ తుగ్లక్‌కు
వారసత్వముగా లభించినది. అతడు యోధుడు
కాకపోవటంచేత పోయిన భూభాగాలు తిరిగి
ఆక్రమించాలనే పట్టుదలగాని, వనరులుగాని
అతనికి లేవు. [illegible] సామ్రాజ్యం లోని [illegible]
సమర్థుడైన ఖాన్-ఇ-జహాన్ మక్బూల్ ప్రధాన
మంత్రి సహాయంతో తన పాలనలో మొదటి
అర్థభాగం బాగా పరిపాలించాడు. ఆ తర్వాత
సుల్తాన బలహీనమైన, ఆలోచనారహిత
విధానాలవల్ల పరిపాలన బాగా క్షీణించినది.
(1) జాగీరు విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టుటము,
సర్దారులను (nobles) [2] [illegible] ప్రముఖులుగా
మార్చుటము. రాజ్య రాబడిని వ్యవహారాలలో
ఉలేమా [3] ఆధిపత్య జోక్యము, లోపభూయిష్టమైన
రెవిన్యూ [4] విధానము, అశాస్త్రీయమైన [5] భూమి
సంస్కరణలు, పౌర, సైనిక ఉద్యోగాలలో వారసత్వ
విధానమును ప్రవేశపెట్టుట, మొదలైన వాటి వల్ల
పరిపాలనలో లొసుగులు ఏర్పడి, బాగా చెడిపోయెను

వీలుకాని విధంగా దెబ్బతిన్నది. బలహీనమైన కేంద్ర ప్రభుత్వాలు, అవినీతికి నిలయాలైన పాలక వర్గాలు, పనిచేయని సైనిక వ్యవస్థ ప్రాదేశిక గవర్నర్లు, స్వతంత్ర ప్రభుత్వాలు, ప్రభుత్వ అధికారాలను ధిక్కరించేందుకు దోహదం చేసి, ఢిల్లీ సుల్తానత్ విచ్ఛిన్నానికి దారితీసినవి. వీటన్నిటిని మించి ఫిరోజ్ తుగ్లక్ దీర్ఘకాలం జీవించడంతో అతని స్వంత రాజ వంశానికి తెగులు అంటని హాని చేసింది. ఎదిగి వచ్చిన, సమర్థులైన పెద్దలటి పుత్రులు కొడుకులు అతని కళ్ల ఎదుటే మరణించారు. దీంతో రాజ్యాధికారం అనుభవం లేని, సరైన శక్తిలేని అతని చిన్న కుమారుల పై పడినది. దానితో స్వార్థపరులైన సర్దారులు కింగ్ మేకర్స్ గా తయారై, యువరాజులను తమ చేతిలో కీలుబొమ్మలవలె మార్చి. ఢిల్లీలో నిరంతర అంతర్యుద్ధాలను లేవదీసి, సుల్తాన సింహాసనాన్ని నవ్వులపాలు చేశారు. ఫిరోజ్ మరణం తర్వాత ఢిల్లీ సుల్తానత్ పేకమేడలవలె కుప్పకూలిపోవడం లో ఆశ్చర్యమేమీ లేదు.

ఢిల్లీ సుల్తానులలో సింహాసనమధిష్ఠించడానికి వారసత్వాన్ని నిర్దిష్ట పద్ధతులు గాని

ఎత్తుగడ ఎందుకని గుర్తింపబడిన సంప్రదాయాలుగా గాని

తెలుసు. ~~కిరాతుల~~ రాజ "అర్హమైన వాడే మనగలడు"

(the survival of the fittest) అనే సాధారణ

ప్రకృతి సిద్ధాంతమును మన రాజు, రాజసింహాసనం

దక్కించుకొనే వారు. ఇండియాలో ముస్లిం

ఆధిపత్యాలు త్వరగా వ్యాపించడానికి ~~ఇది~~ ఎంతో

దోహదపడినా, ఇదే అంతర్గతంగా ~~ఆధారపడి~~ ఆచరణ యోగ్యం

దీర్ఘకాలంలో ఇది రాజరికాన్ని బలహీన పరిచింది.

సమర్థులైన, అయోగ్య రాజకుమారుల కాదా కిరీట

ధారణ పెను సమస్యగా పరిణమించింది. సుల్తానత్

కాలం అంతటా తరచూ రాజులు, రాజవంశాలు

మారిపోవటం ఒక ప్రత్యేకత. రాజకుమారులు,

అత్యాశ పరులైన సర్దారులు సింహాసన అధిష్ఠించుటకు

దగ్గర బంధువులను, తమ తలిదండ్రుల ప్రక్క,

కుటుంబాలను, స్త్రీలను, ~~ఆ~~ మొగవారి కుటుంబాలను

సమూలంగా నాశనం చేసేవారు. విచక్షణా రహితమైన

ఈ మారణ కాండ ~~[illegible]~~ మానవ వనరుల కొరతకు దారితీసి, ఒక్క-ఒక్కనే రాజరిక

వ్యవస్థ మూలాలనే నరికి వేసింది. స్వార్థ పరులైన

సర్దారులు (వీరు విదేశీ జాతులకు, తెగలకు చెందిన వారు),

బానిస అధికారులు, చివరకు అంతఃపుర రాణీస్త్రీలు

సైతం అధికారం కోసం జరిగే ఆటలో తమను తాము

సమర్పణ చేసుకొనే వారు.

[ఢిల్లీ] సుల్తానత్ బలము, స్థిరత్వము రాబ
సైనిక (6) వ్యవస్థపై ఆధారపడి ఉన్నది. నిర్భయము,
ధైర్య సాహస వంతులు అయిన టురుష్క యుద్ధవీరులు
ఆయుధ బలంతో ఇండియాను జయించారు.
సుల్తానత్ కు వారే వెన్నెముక. అయితే సుల్తానుల
సైనిక వ్యవస్థ ఫ్యూడల్ సూత్రములపై ఆధారపడి లేదు.
స్థిరంగా ఈ పద్ధతిలో ఉండే లోపములు లేవని అనటం
కాదు. కాని [అలా ఉన్నను బాగా బలమైన, సాయుధ
స్టాండింగ్ సైన్యాన్ని నిర్మించి, వారికి జీతములను
నగదు రూపంలో ఇచ్చారు. అయితే ఖిల్జీలతో
సహా అలాంటి తదనంతరం వచ్చిన సుల్తానులు ఈ
పద్ధతిని కొనసాగించడంలో విఫలమయ్యారు.
మహమ్మద్-బిన్-తుగ్లక్ పాలనలో రాజసైన్యం
యొక్క దాడి చేసే శక్తి నశించిపోతే
ఫిరోజ్ తుగ్లక్ పాలనలో ఫ్యూడల్ సైనిక నిర్మాణ
యొక్క మౌలిక సూత్రాలను విస్తరించటం వల్ల
రాజరిక సైన్యం యొక్క అంతర్గత శక్తి కూడా
నశించి పోయింది. సర్దారులను (nobles) ను
జాగీరు విధానమును పునరుద్ధరించి, సేనలకు
కూడా జీతములకు బదులు భూములనుండి రెవెన్యూ
(2) కేటాయించటం, సైనిక సేవను వంశపారంపర్యం చేయడం, ముసలివారికి,
(3) సమర్థులకు జీవితాంతం ఇవ్వటం, అట్టి [illegible],
(4) అనవసరమైన చర్యలు, సైన్యాలు యొక్క

క్రమశిక్షణను, సమర్థతను తెచ్చిపెట్టాయి.
ఒకప్పటి ఆ ఫ్యూడల్ శక్తివంతమైన, పటిష్టమైన సైన్యాల యొక్క సైన్యాలు బలహీనమై, ఫిరోజ్ షా తుగ్లక్ ఫిరోజ్ తుగ్లక్ ప్రధాన బాధ్యుడు. తరువాత సింహాసనాన్ని అధిష్టించిన సుల్తానులలో ఏ ఒక్కరికీ పాతరోజుల నాటి బలమైన సైన్యాన్ని పునరుద్ధరించేందుకు శక్తిసామర్థ్యాలు గాని, వనరులు గాని లేవు.

తుగ్లక్ ఢిల్లీ సుల్తానులు నిరంకుశులు. వారి ప్రభుత్వాలు అత్యంత కేంద్రీకృతమైన నియంతృత్వ విధానాలపై ఆధారపడి ఉంది. ఆ సుల్తానులు కొందరు తమ అధికారాలను ఇస్లామిక్ చట్టాలను ప్రతిపాదించారు. కానీ వాస్తవ కాలం సుల్తానుల పాలనా చట్టం అనేది ఏమీ లేకుండానే, రాజు మాటే చట్టంగా పాలన సాగింది. ఈ కారణంగా ప్రభుత్వం యొక్క బలాలు లేదా విజయాలు సుల్తాను యొక్క వ్యక్తిత్వాలు, (7) యోగ్యతల పైన ఆధారపడి ఉండేది. ఫిరోజ్ తుగ్లక్ తర్వాత సింహాసనాన్ని అధిష్టించినవారందరూ బాగా బలహీనులు కావడం, వారి పరిపాలనా యంత్రాంగంపై గట్టి పట్టు సాధించడంలో విఫలురై, స్వార్థపూరితమైన సర్దారుల చేతిలో కీలుబొమ్మలైనారు. దీంతో ఫిరోజ్ తుగ్లక్ మరణించిన దశాబ్దకాలంలో సుల్తానేట్, ఢిల్లీ చుట్టుప్రక్కల ప్రాంతాలకు పరిమితమైపోయింది.

[పూర్వాన ఢిల్లీ సుల్తానత్ పోలీసు రాజ్యం.

అది బలప్రయోగము మీద, క్రౌర్యము మీద ఆధారపడి ఉన్నది. అది పాలకుల (ప్రజల) ఆమోదము కాని, వారి ఇష్టపూర్వక సహకారము కాని ఆధారపడి పొందలేదు.] సుల్తానులు సాధారణంగా తమ భద్రతలను పరిరక్షించటం, పన్నులను వసూలు చేయటం అనే రెండు విధులు నిర్వహించటం అనే సంకుచిత లక్ష్యాలవాదులు. ఒకరిద్దరు సుల్తానులు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజల సుఖసంతోషాలను, రాజ్యము యొక్క సామాజిక-సాంస్కృతిక వికాసానికి కృషి చేసినప్పటికీ, అత్యధికమంది ప్రజాసంక్షేమ కార్యక్రమాలు రాజ్యము యొక్క విధిగా భావించలేదు. [సుల్తానత్ అధికారికంగా ముస్లిం రాజ్యంగా గుర్తించబడింది. రాజ్యంలో అత్యధికంగా ఉన్న ముస్లిమేతరులైన హిందువులు పౌర ప్రతిబంధకములు ఎదుర్కొనేవారు.] ఒకరిద్దరు తప్ప సుల్తానులు ఆ వర్గాల లేదా హిందూ ప్రజల మనః పూర్వక సహకారం పొందుటకు ప్రయత్నించ లేదు. [కాని] ఢిల్లీ సుల్తానులలో అత్యధికమంది పాలకులు పరమత ద్వేషము ప్రదర్శించి, అన్యమతస్థులైన హిందువులను అవమానించి హింసించారు. వీరు హిందూ దేవాలయములను ధ్వంసము చేసిరి.] ఉదాహరణకు ఐబక్ హిందూ దేవాలయములను ధ్వంసము చేసి, వాటి శిథిలాలపై మసీదులు నిర్మించగా, ఇల్టుట్మిష్ వంటి

ఉజ్జయిని యందు యాత్రలో ప్రసిద్ధిగాంచిన
మహాకాళ ఆలయములను ధ్వంసము చేసెను.
అల్లాఉద్దీన్ ఖిల్జీ తన శాసనముల ద్వారా
హిందువులపై అనేక ఆంక్షలు విధించెను.
లోడి వంశీయుడైన సికందర్ షా హిందువులు
పవిత్ర నదులందు స్నానములు చేయరాదని
శాసించెను. పెక్కుమంది సుల్తానులు
ఉద్యోగములను ఎరచూపి, బలవంతముగా
మహమ్మదీయ మతములోనికి మార్చారు.
అంతేకాక కొంతమంది సుల్తానులు ఇస్లాం
మతంలోని షియా, సూఫీ శాఖలను
కూడా హింసించి వారి అభిమానము కోల్పోయిరి.
ఈ కారణంగా హిందువులు ప్రభువుల పట్ల ఉదాసీన-
వైఖరిలో ఉండి రాజవంశముల ఉత్థాన పతనముల
పట్ల ఏమాత్రం ఆసక్తి కనపరచేవారు కాదు. అయితే
బలమైన హిందూ ప్రభువులు అవకాశం చిక్కినప్పుడల్లా
సుల్తాన్ పై సాయుధ తిరుగుబాట్లు చేసి, తిరిగి
స్వాతంత్ర్యం పొందుటకు తీవ్ర గెరిల్లా ప్రయత్నం
చేసేవారు. ఈ విధముగా సుల్తానులకు ప్రజాభిమానము
వారికి మద్దతు ~~[illegible]~~ లేదు.

(మహమ్మద్ బిన్ తుగ్లక్ పాలనలో)

మొదటి దశాబ్దంలో ఢిల్లీ సామ్రాజ్య పరిధి అనేక
ప్రాంతముల వరకు విస్తరించటం మూలంగా, అట్టి

సువిశాల (10) సామ్రాజ్య క్షీణదశలు చీకటి యుగాలు అప్పటి
అంధయుగాలుగా ఉన్నా వారసత్వంలో కొంత బలమున్నది.
కృషికేతన సౌకర్యాలు, రవాణా సౌకర్యాలు
ఇంకా అభివృద్ధి చెందని ఆ కాలంలో, సార్వభౌమాధి-
-కారాన్ని [illegible] విశాల ప్రాంతాలపై వ్యాప్తమైన విధంగా
కలిగియుండటం కష్టసాధ్యాలు. ఇంత విశాల
ప్రాంతాల గవర్నర్లు, సుల్తాను తప్పులలో ఉన్నప్పుడు
గాని, ఈ సార్వభౌమాధికార ప్రభుత్వాలు విఫలమైనప్పుడు
-గానున్నప్పుడు గాని, వనరులను (ఆదాయాలు, సైన్యం)
సమీకరించుకొని, స్వతంత్ర పాలకులుగా
వ్యవహరించటం మొదలుపెట్టారు. మహమ్మద్ బిన్
తుగ్లక్ పాలనా కాలంలో ఢిల్లీ సుల్తానుల [illegible] ఇవి
(దక్షిణ పీఠభూములు) సుల్తానులతో పాటు (11) ఢిల్లీ సర్దారులు తమ
కర్తవ్యాలను విస్మరించి, అధికార కాంక్షాపరులైరి.
తద్వారా వారిలో వారు ఆధిపత్యాల కొరకు
కొట్లాడుకొనసాగారు. వీరిలో అనేక ముఠాలు
ఏర్పడి, పరస్పర కలహపడి, [illegible] ముఠాలు
పడెను. వీరు అవకాశము చిక్కినప్పుడల్లా,
సుల్తానును పదవీచ్యుతుని చేయ ప్రయత్నించారు.
సయ్యద్, లోడి వంశముల కాలంలో సర్దారులు విశృంఖలంగా
తమ ఇష్టానుసారముగా ప్రవర్తించారు. వీరిని అణచలేని
పాలకులు నాటి [illegible]. [illegible]
[illegible], సర్దారులందరూ ఏకమై

లోడీ ప్రాబల్యమును అంతమొందించి బాబరును భారతదేశముపైకి దండెత్తి రావలసిందిగా ఆహ్వానించారు. అందువలననే ఢిల్లీ సామ్రాజ్యము విచ్ఛిన్నతకు గల కారణములలో సర్దార్ల పాత్ర ప్రధానమైనది" అని చరిత్రకారుల అభిప్రాయము.

~~తుగ్లక్ క్రీ.శ. 1336 లో హరిహర, బుక్క రాయలు~~

(x) కొంతకాలానికి, స్వతంత్ర పిపాసులైన సామంతులు స్వతంత్రులు అయినారు. తుగ్లక్ 1336 లో హరిహర, బుక్క రాయలు విజయనగర సామ్రాజ్యమును, క్రీ.శ. 1347లో గుల్బర్గాలో అల్లా ఉద్దీన్ హసన్ గంగు బహమనీ రాజ్యమును స్థాపించి దక్షిణాపథంలో సుల్తాన్ ఆధిపత్యాన్ని త్రోసిపుచ్చారు. అలాగే ఉత్తరాపథంలో గుజరాత్‌లో జఫర్ ఖాన్, మేవాడ్‌లో రాణా సంఘ, మధురలో జలాలుద్దీన్ హసన్‌లు స్వతంత్రులైరి. వీరితో పాటు బెంగాల్, సింధు, మాల్వా, ఖాందేశ్, జౌన్‌పూర్ రాష్ట్ర పాలకులు స్వతంత్ర ప్రకటనలు చేసిరి. తుగ్లక్ ఢిల్లీ సుల్తానత్, స్వతంత్ర రాజ్యాలుగా విడిపోతుంటే నసీరుద్దీన్ మహమ్మద్ కాలం నాటికి (చివరి తుగ్లక్ వంశము వారు) ఢిల్లీ సుల్తానత్ అధికారము ఢిల్లీ పరిసరములకు మాత్రమే పరిమితమై ఉండెను.

(12) ఢిల్లీ సుల్తానత్ మొదటి నుండి విదేశీ దండయాత్రలను గురించి, చివరకు ఆ దండయాత్రల ప్రభావము వల్లనే పతనమైనది. ప్రారంభంలో మంగోలులు తరచుగా ఢిల్లీ సామ్రాజ్యముపై దాడులు సాగించి దేశ సంపదను కొల్లగొట్టి ప్రజా జీవనమును భీభత్సము చేసి, శాంతి భద్రతలకు అంతరాయము కలిగించిరి. ఈ దండయాత్రల నిరోధమునకు ఢిల్లీ సుల్తానుల ధన, సైనిక బలములు క్షీణించె. క్రీ.శ.1398 లో తైమూరు ఢిల్లీ సామ్రాజ్యముపై దండెత్తి ఢిల్లీ నగరమును ధ్వంసం చేసెను. ఢిల్లీ నగరవాసులను అనేక విధములుగ చిత్రహింసలపాలు చేసి, అపార ధన సంపదలను దోచుకొనెను. ఢిల్లీ సుల్తాను, ప్రధాన మంత్రి ఢిల్లీని వదలి పారిపోగా, రక్షకులు 3 మాసములు ఢిల్లీని పాలించే పాలకుడే కరువయ్యెను. ఇట్టి అరాచక పరిస్థితులలో సామంతులు విజృంభించి స్వతంత్రులైరి. ప్రజలలో సుల్తాన్ అనిన భయం, భక్తులుగాని, గౌరవ మర్యాదలు కానివ్వు. లోడీల హయాంలో ~~బహ్లుల్~~ బహ్లుల్ లోడి సుల్తానత్ ప్రాభవాన్ని పునరుద్ధరించుటకు కొంత ప్రయత్నించినను గాని. విచ్ఛిన్నకర శక్తుల ధోరణిని అరికట్టలేక

పోయినాయి. ఇట్టి పరిస్థితులలో ఇబ్రహీం లోడి పాలనను గమనించి, (అఫ్ఘాన్) సర్దారులు బాబర్‌ను భారత దేశం పైకి దండయాత్రకు ఆహ్వానించారు. క్రీ.శ. 1526 లో బాబర్ భారత దేశం పై దండెత్తి (13) మొదటి పానిపట్టు యుద్ధంలో చివరి ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీం లోడిని ఓడించి, ఢిల్లీ ఆగ్రాలను స్వాధీనం చేసుకొని మొగల్ సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ఈ సంఘటనతో ఢిల్లీ సుల్తానత్ అంతమయ్యెను.

సంక్షిప్తంగా ---

1) మలబార్ గవర్నర్లు తిరుగుబాటు అణచడంలో వైఫల్యం.. [illegible]
2) తుగ్లక్ విధానాల ముప్పు < విదేశీ / ప్రజా పాలన ఆదేశాల / అణచబడని హిందూ
3) MBT అనాలోచిత పనులు -- 22 తిరుగుబాట్లు ... బెం, బీ, గు, గో, సిం / స్వతంత్రరాజ్యాలు బహ్మనీ, విజయనగరం
4) ఫిరోజ్ చర్యలు
5) అర్హులైన వారే మనగలరన్న సిద్ధాంతం
6) సైనిక పాలన క్షీణించడం
7) బలహీన సుల్తానుల వారసులు
8) పోలీసు రాజ్యం
9) పరమత ద్వేష విధానం
10) సామ్రాజ్య విశాలత్వం
11) సర్దారుల అధికార దాహం
12) విదేశీ దండయాత్రలు esp. తైమూరు
13) మొదటి పానిపట్టు యుద్ధం.

page 171 of J.L. Mehta vol II

Q: Sher Sha was a reformer but no innovator.

